



RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 159 | శనివారం 19 - 7 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 159 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 19 SATURDAY JUIY 2025 PAGES : 8 Rs :2-00


## గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా ఆంధ్రప్రదేశ్




### ఏపీలో పరిశోధనలు చేయండి -పెట్టుబడులు పెట్టండి
### తక్కువ వ్యయంతో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేయండి
### రెండు రోజుల్లో అమరావతి గ్రీన్ హైడ్రోజన్ డిక్లరేషన్
### గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్ లో సీఎం చంద్రబాబు నాయుడు

అమరావతి, హైడ్రోజన్ వ్యాలీగా ఆంధ్రప్రదేశ్ ను తయారు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. గ్రీన్ హైడ్రోజన్ పై పరిశోధనలు చేయాలని, ఆ రంగంలో పెట్టుబడులు పెట్టాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. అందుకు తగిన మౌలిక సదుపాయాలను కల్పిస్తామని సీఎం స్పష్టం చేశారు. శుక్రవారం అమరావతిలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో నిర్వహించిన గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్ లో ముఖ్యఅతిథిగా సీఎం చంద్రబాబు హాజరై ప్రసంగించారు. గ్రీన్ హైడ్రోజన్ ను తక్కువ వ్యయంతోనే ఉత్పత్తి చేసేలా కొత్త సాంకేతికను అభివృద్ధి చేయాలని సీఎం స్పష్టం చేశారు. ఈమేరకు యూనివర్సిటీలు, పరిశోధకులు ముందుకు రావాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ఈ అంశంపై సీఎం మాట్లాడుతూ..” గ్లోబల్ వార్మింగ్ దృష్ట్యా గ్రీన్ హైడ్రోజన్ ప్రాధాన్యం పెరిగింది. పర్యావరణ హితాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి పెద్ద ఎత్తున జరగాలి. 2070 నాటికి కర్బన రహిత ఇంధనాలు వాడాలన్నది మన జాతీయ లక్ష్యం.తక్కువ ఖర్చుతో హరిత విద్యుత్ తయారీ, స్టోరేజ్?పై దృష్టి సారించాలి. కేంద్రం కూడా గ్రీన్ హైడ్రోజన్? పరిశోధన, ఉత్పత్తికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తోంది. కొత్త ఆవిష్కరణలను అందిపుచ్చుకునేందుకు ఏపీ ఎప్పుడూ ముందు ఉంటుంది. ఇంధన ఖర్చు తగ్గాలి ప్రజలకు ప్రయోజనం చేకూరాలన్నదే ముఖ్యం. గ్రీన్ హైడ్రోజన్?తో అతి తక్కువ ఖర్చుతో విద్యుత్ ఇవ్వడం సాధ్యం. 2030 నాటికి 500 గిగావాట్ల గ్రీన్ హైడ్రోజన్ తయారీ లక్ష్యంగా ప్రధాని నిర్ణయించారు. గ్రీన్ హైడ్రోజన్ తయారీ లక్ష్యంలో ఏపీ ప్రముఖ భాగస్వామిగా ఉంటుంది” అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.


**గ్రీన్ హైడ్రోజన్..గేమ్ ఛేంజర్**

ఇంధన రంగంలో ప్రస్తుతం సమాజం ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించేలా పరిశోధనలు చేసి పరిష్కారం అన్వేషించాలని పరిశోధకులకు సీఎం పిలుపునిచ్చారు. సంప్రదాయ ఇంధన వనరుల కారణంగా తీవ్రమైన కాలుష్యం బారిన పడుతున్నామని నెట్ జీరో కార్బన్ లక్ష్యాల సాధనకు గ్రీన్ హైడ్రోజన్ లాంటి ఇంధనమే సరైన పరిష్కారమని సీఎం అన్నారు. ఇక సమీప భవిష్యత్ అంతా గ్రీన్ హైడ్రోజన్ దేనని.. ఇంధన రంగంలో అది గేమ్ ఛేంజర్ గా మారుతుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అయితే తక్కువ ఖర్చుతో సామాన్యులు కూడా వ్యయం భరించేలా ఉండే దీనిని ప్రజలకు అందుబాటులోకి తేవాలని సూచించారు. ఏపీలోనూ గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి ఇప్పటికే కార్యాచరణ ప్రారంభించామని ముఖ్యమంత్రి వెల్లడించారు. విశాఖలో ఎన్టీపీసీ సంస్థ గ్రీన్ హైడ్రోజన్ తయారు చేసేందుకు ప్లాంట్ ను ఏర్పాటు చేస్తోందని అన్నారు. అలాగే కాకినాడలో గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి కూడా త్వరలోనే ప్రారంభం అవుతుందన్నారు. 160 మెగావాట్ల గ్రీన్ హైడ్రోజన్ విద్యుత్ ఉత్పత్తి లక్ష్యాన్ని ఏపీ నిర్దేశించుకుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. 3 గిగావాట్ల సామర్థ్యంతో ఎలక్ట్రోలైజర్ల ద్వారా గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తితో పాటు ఏపీలో సౌర, పవన, పంప్డ్ విద్యుత్ ఉత్పత్తికి అపారమైన వనరులు ఉన్నాయని స్పష్టం చేశారు. అమరావతిలో కృత్రిమ మేధ కేంద్రంగా క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేస్తున్నామని.. రాష్ట్రాన్ని గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా నూ తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి అన్నారు. రెండు రోజుల సదస్సు అనంతరం అమరావతి గ్రీన్ హైడ్రోజన్ డిక్లరేషన్ ను ప్రకటిస్తామని.. ఏడాది తర్వాత డిక్లరేషన్ అమలు పై సమీక్షిస్తామని సీఎం వెల్లడించారు.

**గ్రీన్ హైడ్రోజన్ , గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తికి సీఎం సమక్షంలో రూ.51 వేల కోట్లకు ఒప్పందాలు**

ఏపీలో గ్రీన్ హైడ్రోజన్ , గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి చేసేందుకు రెండు సంస్థలు ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో సదస్సు వేదికగా ట్రాన్సఫర్మేటివ్ అవగాహనా ఒప్పందాలను కుదుర్చుకున్నాయి. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం- ఆయా సంస్థల ప్రతినిధులు ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. యూకేకు చెందిన యమ్నా సంస్థ రూ.16 వేల కోట్ల పెట్టుబడితో నెల్లూరు జిల్లా కృష్ణపట్నం వద్ద ఏడాదికి 1 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో ప్లాట్ ను ఏర్పాటు చేసేందుకు ఎంఓయూ కుదుర్చుకుంది. అలాగే కేఎస్ఎహెచ్ ఇన్ఫ్రా సంస్థ మచిలీపట్నంలో 150 కిలోటన్నుల సామర్థ్యంతో గ్రీన్ హైడ్రోజన్ , 600 కిలోటన్నుల గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి సామర్థ్యంతో ప్లాట్లను ఏర్పాటు చేయనుంది. దీనికోసం రూ.35 వేల కోట్ల రూపాయల్ని పెట్టుబడి పెట్టనుంది. అంతకుముందు సదస్సులో భాగంగా ఇంధన రంగానికి చెందిన వివిధ సంస్థల సీఈఓలు, ఎండీలతో ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖాముఖి భేటీ అయ్యారు. ఈ సదస్సుకు నీతి ఆయోగ్ సభ్యుడు వి.కె.సారస్వత్, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తదితరులు హాజరయ్యారు.

## టీడీపీకి అశోక్ గజపతిరాజు రాజీనామా..!



అమరావతి: తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, ఆ పార్టీ వ్యవస్థాపక సభ్యుల్లో ఒకరైన పూసపాటి అశోక్ గజపతిరాజు ఇవాళ ఆ పార్టీకి గుడ్ బై చెప్పేశారు. ఈ మేరకు తన రాజీనామా లేఖను టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడితో పాటు రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుకు కూడా పంపించారు. ఈ మేరకు తన రాజీనామాను ఆమోదించాలని ఈ లేఖల్లో అశోక్ గజపతిరాజు పార్టీ అధిష్టానాన్ని కోరారు. తాజాగా గోవా గవర్నర్ గా అశోక్ గజపతిరాజును కేంద్రం నియమించింది. దీంతో ఆయన త్వరలో బాధ్యతలు చేపట్టబోతున్నారు. ఈ నేపథ్యంలో తాను ప్రాతినిధ్యం వహిస్తున్న రాజకీయ పార్టీకి తప్పనిసరిగా రాజీనామా చేయాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో అశోక్ తన రాజీనామాను అధికారికంగా సమర్పించారు. గోవా గవర్నర్ గా రాజకీయాలకు అతీతంగా పని చేయాల్సి ఉన్నందున తెలుగు దేశం పార్టీతో తన సుదీర్ఘ అనుబంధాన్ని ఆయన తెగతెంపులు చేసుకు న్నారు.తెలుగు దేశం పార్టీతో పాటు పార్టీ పొలిట్ బ్యూరోకు కూడా రాజీనామా చేస్తున్నట్లు అశోక్ గజపతిరాజు అధినేత చంద్రబాబుకు పంపిన లేఖలో పేర్కొన్నారు. పార్టీ పొలిట్ బ్యూరోలో పని చేసేందుకు తనకు అవకాశం కల్పించినందుకు, తద్వారా పార్టీతో పాటు ప్రజలు, దేశానికి సేవ చేసేందుకు అవకాశం కల్పించినందుకు చంద్రబాబుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ లేఖ కాపీని మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాల యానికి కూడా ఆయన పంపారు.1982లో ఎన్టీఆర్ టీడీపీ స్థాపించినప్పుడు విజయనగరం రాజుగా ఉన్న అశోక్ గజపతిరాజు పార్టీలో చేరారు. అప్పటి నుంచి వరుసగా 43 ఏళ్ల పాటు ఆయన టీడీపీలోనే కొనసాగారు. అలాగే మధ్యలో 2004లో మినహా వరుసగా విజయనగరం ఎమ్మెల్యే, ఎంపీగా గెలుస్తూ వచ్చారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో మంత్రిగా కొనసాగారు. విలువలతో కూడిన, మర్యాదపూర్వక రాజకీయాలు చేస్తూ వచ్చిన అశోక్ గజపతిరాజు పదవుల కోసం కూడా ఏనాడూ లాబీయింగ్ చేసింది లేదు. ఆయన్నే పదవులు వెతుక్కుంటూ వచ్చాయి. చివరికి గోవా ప్రథమ పౌరుడిగా (గవర్నర్) పదవి ఆయనకు దక్కింది.

## మహిళా కమీషన్ వద్దకు రోజా.. నగరి ఎమ్మెల్యేపై చర్యలకు డిమాండ్



అమరావతి: మాజీ మంత్రి రోజా పైన ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ అనుచిత వ్యాఖ్యలు చేశారని ఇప్పటికే రోజా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఇక వైసిపి నేతలు కూడా రోజాపై భాను ప్రకాష్ అసభ్య పదజాలంతో చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో వైసిపి మహిళా నేతల పైన ఈ తరహా వేధింపులు కొనసాగుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.చంద్రబాబు ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు. ఇక ఇప్పటికే తన పైన నగరి ఎమ్మెల్యే చేసిన అనుచిత వ్యాఖ్యలపై పోలీసులకు ఫిర్యాదు చేసిన రోజా, పోలీసులు పట్టించుకోకపోవడంతో మహిళా కమిషన్ ను ఆశ్రయించారు. జాతీయ మహిళా కమిషన్ కు, ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ కు రోజా ఫిర్యాదు చేశారు. మహిళల వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్న టిడిపి ఎమ్మెల్యే పైన చర్యలు తీసుకోవాలని ఆమె కమిషన్ ను కోరారు.మరోవైపు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తన అధికారిక ట్విట్టర్ ఖాతాలో రోజా పైన చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తోంది. పార్టీ మహిళానేతలకు సంబంధించిన వీడియోలను పోస్ట్ చేస్తూ టిడిపి ఎమ్మెల్యే పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తుంది. తాజాగా వైయస్సార్సీపి స్టేట్ మహిళావిభాగం సెక్రెటరీ కొర్ల శిరీష మాట్లాడుతూ మహిళల పట్ల ఏమాత్రం గౌరవం లేని గాలి భాను ప్రకాష్ ఎమ్మెల్యే పదవికి ఏమాత్రం అర్హుడు కాదని మండిపడ్డారు.మాజీ మంత్రి రోజాను ఆయన నోటికొచ్చినట్లు అవమానించడం ఆయన అహంకారానికి ప్రతీక అని విరుచుకుపడ్డారు. గాలి భాను ప్రకాష్ పైన కచ్చితంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. టిడిపి మహిళలను ఇన్సల్ట్ చేస్తుందని, ఈ విధంగా అవమానించడం అధికార పార్టీకి ఏ విధంగా సమంజసమో చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు.అంతేకాదు నగరి పోలీస్ స్టేషన్ లో భాను ప్రకాష్ పై రోజా ఫిర్యాదు చేశారని, అసభ్య పదజాలంతో దూషిస్తూ, అగౌరవంగా మాట్లాడిన ఎమ్మెల్యే భాను ప్రకాష్ పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని నగరి సీఐ విక్రమ్ కు రోజా ఫిర్యాదు చేసినట్టు పేర్కొన్నారు. మళ్లీ నీతులు చెప్తారా... లేదా మీ కూటమి ఎమ్మెల్యేపై చర్యలు తీసుకునేది ఏమైనా ఉందా అంటూ చంద్రబాబును, హోం మంత్రి వంగలపూడి అనితను, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను నిలదీస్తున్నారు.

## ఇస్లాంపూర్ ఇక ఈశ్వర్‌పూర్..
### మహారాష్ట్ర సర్కార్ నిర్ణయం




ముంబయి: మహారాష్ట్ర సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. సంగ్లీ జిల్లాలోని ఇస్లాంపుర్ పేరును ఈశ్వర్పుర్‌గా మార్పు చేసినట్లు ప్రకటించింది. ఈ మేరకు నిన్న జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి ఛగన్ భుజ్ బల్ అసెంబ్లీ వేదికగా శుక్రవారం ప్రకటించారు.రాష్ట్ర మంత్రివర్గం తీసుకున్న ఈ నిర్ణయాన్ని ఆమోదం కోసం కేంద్రానికి పంపనున్నట్లు చెప్పారు. మహారా ష్ట్రలో ఇప్పటికే ఔరంగాబాద్‌ను ఛత్రపతి శంభాజీన గర్‌గా, ఉస్మానాబాద్‌ను ధారాశివ్‌గా మారుస్తూ గత ప్రభుత్వం నిర్ణయం తీసుకోగా,, కేంద్రం ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే.ఇస్లాంపుర్ పేరును ఈశ్వర్‌పుర్‌గా మార్చాలన్న డిమాండ్ ఎప్పట్నుంచో పెండింగ్‌లో ఉండగా.. తాజాగా హిందుత్వ సంస్థ శివ్ ప్రతిష్ఠాన్ మరోసారి ఈ అంశంపై కలెక్టరేట్‌లో విజ్ఞాపన పత్రం అందజేసింది. ఈ నేపథ్యంలోనే మహారాష్ట్రలో సీఎం దేవేంద్ర ఫడణవీస్ సారథ్యం లోని కూటమి ప్రభుత్వం పేరు మార్పునకు ఆమోదం తెలిపింది. ఇస్లాంపుర్ పేరు మార్చాలన్న డిమాండ్ 1986 నుంచి పెండింగ్‌లో ఉందని శివసేన నేత ఒకరు తెలిపారు.

## నిమిష ప్రియ కేసు..
## అది కేంద్రాన్నే అడగండి: సుప్రీంకోర్టు



దిల్లీ: యెమెన్‌లో మరణశిక్ష ఎదుర్కొంటోన్న కేరళ నర్సు నిమిష ప్రియ కేసులో ఉత్కంఠ ఇంకా కొనసాగుతూనే ఉంది. ఈ కేసులో బాధిత కుటుంబంతో మాట్లాడేందుకు తాము యెమెన్‌కు వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని నిమిష తరఫున బృందం సుప్రీంకోర్టు ను కోరింది.దీనిపై న్యాయస్థానం స్పందిస్తూ.. అందుకోసం కేంద్ర ప్రభుత్వం వద్దకే వెళ్లాలని సూచించింది.నిమిష ప్రియ కేసుపై తాజాగా అత్యున్నత న్యాయస్థానం మరోసారి విచారణ జరిపింది. ఈసందర్భంగా ఆమెకు మరణశిక్ష అమలును యెమెన్ తాత్కాలికంగా నిలిపివేసిన విషయాన్ని కేంద్రం ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లింది. ఈ కేసులో తమవైపు నుంచి చర్యలు కొనసాగుతున్నాయని కేంద్రం తరఫున అటార్నీ జనరల్ ఆర్.వెంకటరమణి కోర్టుకు తెలిపారు. ఆమె క్షేమంగా స్వదేశానికి తిరిగిరావాలని ప్రభుత్వం కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రభుత్వం స్పందనపై ధర్మాసనం సంతృప్తి వ్యక్తంచేసింది. నిమిష ప్రియ కేసులో కేంద్రం సాధ్యమైన ప్రయత్నాలు చేస్తోందని తెలిపింది.విచారణ సందర్భంగా నిమిష ప్రియ తరఫున న్యాయవాదుల బృందం కోర్టుకు ఓ అభ్యర్థన చేసింది. ఈ కేసులో బాధిత కుటుంబంతో సంప్రదింపులు జరిపేందుకు వీలుగా యెమెన్ వెళ్లేందుకు తమకు అనుమతి ఇవ్వాలని కోరింది. దీనిపై స్పందించిన ధర్మాసనం.. ప్రస్తుతం ఆ దేశానికి వెళ్లకుండా ప్రయాణ ఆంక్షలు ఉన్నందున దీనిపై కేంద్ర ప్రభుత్వమే నిర్ణయం తీసుకోవాల్సి ఉందని పేర్కొంది. ఇందుకోసం ప్రభుత్వం వద్ద అభ్యర్థన చేసుకునేలా పిటిషనర్లకు అనుమతి కల్పించింది. అనంతరం ఈ కేసు తదుపరి విచారణను ఆగస్టు 14వ తేదీకి వాయిదా వేసింది.యెమెన్ దేశస్థుడి హత్య కేసులో నిమిష ప్రియకు జులై 16న మరణశిక్ష అమలుచేయాల్సి ఉండగా.. చివరి నిమిషంలో అక్కడి ప్రభుత్వం దీన్ని వాయిదా వేసింది. బ్లడ్ మనీపై బాధిత కుటుంబంతో చర్చలు జరిపేందుకు మరింత సమయం ఇవ్వాలని భారత ప్రభుత్వం చేసిన అభ్యర్థనకు ఆ దేశం సానుకూలంగా స్పందించింది. అయితే, ఈ బ్లడ్ మనీకి తాము ఎన్నటికీ అంగీకరించబోమని బాధిత కుటుంబం చెబుతోంది. దీంతో ఈ కేసు ఎలా ముగుస్తుందోన్న ఉత్కంఠ నెలకొంది.

## సైబర్ నేరాలు చేయాలంటే వణికేలా....!
### రఘురామ కీలక ప్రకటన..!



అమరావతి: ఏపీలో సైబర్ నేరాల సంఖ్య నానాటికీ పెరిగిపోతోంది. ప్రస్తుతం అందుబాటులో ఉన్న చట్టాలు వీటిని నియంత్రించలేకపోతున్నాయి. ప్రభుత్వాలకు ఎంత చిత్త శుద్ధి ఉన్నా సైబర్ నేరగాళ్లు కొత్త కొత్త రూపాల్లో విరుచుకుపడుతున్నారు. జనం డబ్బులు కొల్లగొడుతున్నారు. దీంతో సైబర్ నేరాలపై ఉక్కుపాదం మోపేందుకు వీలుగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.సైబర్ క్రైమ్స్ పై ఉక్కుపాదం మోపేందుకు వీలుగా ప్రస్తుతం ఉన్న చట్టానికి మరింత పదును పెట్టే విధంగా వచ్చే శాసన సభా సమావేశాల్లో చట్ట సవరణ బిల్లును ప్రవేశపెట్ట నున్నట్లు అసెంబ్లీ పిటిషన్ల కమిటీ ఛైర్మన్ రఘురామకృష్ణంరాజు వెల్లడించారు. పటిష్టమైన చట్ట రూపకల్పనకు హోం, ఐటీ శాఖల కార్యదర్శులతో జరిగిన శాసనసభ పిటిషన్ల కమిటీ సమావేశంలో దీనిపై సమగ్రంగా చర్చించినట్లు రఘురామ తెలిపారు. కమిటీ సభ్యులు కొణతాల రామకృష్ణ, పల్లా శ్రీనివాసరావు, పి విష్ణు కుమార్ రాజు, గురజాల జగన్మోహన్ తో కలసి ఆయన ఈ సమావేశం నిర్వహించారు.రాష్ట్రంలో జరుగుతున్న సైబర్ నేరాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఇప్పటికే పలు ఆదేశాలు జారి చేశారని, ఈ అంశంపై అసెంబ్లీ పిటిషన్ల కమిటీ కూడా ప్రత్యేక దృష్టి సారించినట్లు రఘురామ తెలిపారు. బెట్టింగ్ యాప్స్, లోన్ యాప్స్ వల్ల రాష్ట్రంలోని ఎంతో మంది అమాయకులు మోసపోతున్నారని, వీటికి సంబంధించి కేవలం 4 శాతం కేసులు మాత్రమే నమోదు అవుతున్నా యన్నా యని తెలిపారు. మొత్తం రూ.960 కోట్లు మేర మోసం జరిగిందని, ఇందులో రూ.300 కోట్ల వరకూ రికవరీ చేసినట్లు గతేడాది నివేదికలు చెప్తున్నా యన్నారు.ఈ లెక్కన ఏడాదికి దాదాపు రూ.30 వేల కోట్ల వరకూ సైబర్ నేరాలు జరుగుతున్నట్లు రఘురామ పేర్కొన్నారు. మోస పూరిత యాప్స్ ను రూపొందించే వారిపైనా, సిస్టమ్స్ లో వాటిని లోడ్ చేసేవారిపై కేసులు పెట్టే అవకాశం ప్రస్తుతం చట్ట ప్రకారం లేదని, అందుకే దాన్ని సవరించి కొత్త చట్టం తెస్తామని తెలిపారు. దీనిపై సమగ్రమైన నివేదికను తమ కమిటీ త్వరలో స్పీకర్ కు అందిస్తుందన్నారు.

# దశాబ్దాల కాలంగా ఉన్న 102 ఎకరాల భూమికి విముక్తి కల్పించిన జిల్లా కలెక్టర్



రాయల్ జర్నలిజం (బాపట్ల) జూలై 18 : దశాబ్దాలుగా 22 ఏలో ఉన్న 102 ఎకరాల భూమికి విముక్తి కల్పిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి ప్రకటించారు. నిజాంపట్నం మండలం ముత్తుపల్లి గ్రామంలోని రైతులతో శుక్రవారం స్థానిక కలెక్టరేట్లో ఆయన సమావేశం నిర్వహించారు. సాగులో ఉన్న ఆ భూమి యజమానులకు పూర్తిస్థాయిలో యాజమాన్య హక్కులు కల్పిస్తామని కలెక్టర్ తెలిపారు. ముత్తుపల్లి గ్రామంలోని 87 మంది రైతులకు చెందిన 102 ఎకరాల భూమికి రైతు వారి పట్టా భూమి కింద పాస్ పుస్తకాలు ఇస్తామన్నారు. ఆ భూమికి పూర్తిస్థాయిలో యాజమాన్య హక్కులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. గతంలో పనిచేసిన రెవెన్యూ అధికారులు ఆ భూమిని పోరంబోకు భూమిగా దస్త్రాలలో నమోదు చేశారన్నారు. తప్పుగా నమోదు చేయడం ద్వారా ఆరు దశాబ్దాలుగా సదరు రైతులు ఇబ్బందులు పడుతున్నామని 20 రోజుల క్రితం కలెక్టర్ కు విన్నవించారు. మా భూములు నిషేధిత జాబితాలో ఉన్నాయని, సమస్యను పరిష్కరించాలని అభ్యర్థించారు. స్పందించిన కలెక్టర్ విచారణ జరిపించారు. తదుపరి రైతులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. రెవిన్యూ దస్త్రాలలో తప్పుగా నమోదు చేయడం ద్వారానే ఆ గ్రామ రైతులు ఇబ్బందులు పడుతున్నట్లు గుర్తించామన్నారు. అప్పట్లో ఉన్న రెవెన్యూ అధికారులు వాటిని సరి చేయక పోవడంతోనే 1987లో పోరంబోకు భూములుగా దస్త్రాలలో నమోదయ్యిందన్నారు. తదుపరి 22 ఏ నిషేధిత భూముల జాబితాలోకి వెళ్లిపోయిందని తెలిపారు. దశాబ్దాల క్రితం దస్త్రాలన్ని క్షుణ్ణంగా పరిశీలించి, విచారించిన తదుపరి ఆ భూములు 87 మంది రైతులవేనని తేలిందన్నారు. ప్రభుత్వంతో చర్చించిన అనంతరం ఆ భూమికి సాగు పట్టా భూమిగా గుర్తించామన్నారు. సదరు రైతుల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతో కలెక్టర్ నిర్ణయం తీసుకున్నారు. సంబంధిత రెవెన్యూ దస్త్రాలలో నమోదు చేస్తామని, 87 మందికి పూర్తిస్థాయిలో యాజమాన్య హక్కులు కల్పిస్తామని చెప్పారు. పట్టాదారు పాస్ పుస్తకాలు ఇస్తామని వారికి హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో రేపల్లె ఆర్డిఓ రామలక్ష్మి, నిజాంపట్నం తహసిల్దార్ ఎం శ్రీనివాసరావు, ముత్తుపల్లి గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమ పథకాలు అందుతున్నాయా



కర్లపాలెం,జూలై 18(రాయల్ జర్నలిజం) కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గం కర్లపాలెం మండలం బోలాయపాలెం గ్రామంలో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ పాల్గొని ఇంటింటికీ వెళ్లి గత ఏడాది కాలంలో నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి,పెట్టుబడులు, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకుని, ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, కరపత్రాలను ప్రజలకు అందించారు. ప్రతి కుటుంబాన్ని కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకొని,వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని నాయకులకు, అధికారులకు సూచించారు. అభివృద్ధిని ప్రతి ఇంటికి చేరవేయాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్లపాలెం మండలం పార్టీ అధ్యక్షుడు ఏపూరి భూపతిరావు,గ్రామ పార్టీ అధ్యక్షుడు కేసాని యోసు బాబు , క్లస్టర్,యూనిట్, బూత్ ఇన్ ఛార్జ్ లు గ్రామ కమిటీ నాయకులు,తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


# దేశ సేవ చేసిన మాజీ సైనికులకు ఎల్లవేళలా అండగా ఉంటాను



బాపట్ల,జులై 18 (రాయల్ జర్నలిజం) బాపట్ల పట్టణంలోని సూర్యలంక రోడ్ లో ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ను మర్యాదపూర్వకంగా కలిసి మాజీ సైనికుల కు సంబంధించిన పలు అంశాలపై వినతిపత్రాన్ని అందించిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తాండ్ర సాంబశివరావు.ముందుగా బాపట్ల అసోసియేషన్ కు నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ సభ్యులను పరిచయం చేయగా, నూతన అధ్యక్ష కార్యదర్శులు పుట్టా ఆదిశేషారెడ్డి, షేక్ మొహినుద్దీన్ లతో సహా కమిటీ సభ్యులు అందరికి శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ శుభాకాంక్షలు మరియు అభినందనలు తెలియజేశారు. నూతనంగా ఎన్నుకోబ డిన కమిటీ సభ్యులు కూడా మాజీ సైనికుల కు మంచి సేవలు అందించాలి అని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ, దేశ సేవ చేసిన మాజీ సైనికులకు మరియు మాజీ సైనికుల కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా పార్టీలకు అతీతంగా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కూటమి ప్రభుత్వం మాజీ సైనికులకు కార్పొరేషన్ ఏర్పాటు గురించి అనౌన్స్ చేసిన సంగతిని కూడా శాసన సభ్యులు వేగేశన గుర్తు చేశారు. మాజీ సైనికులకు సెల్యూట్ చేసి తన దేశ భక్తిని చాటుకున్న శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ కి ప్రతి గా సెల్యూట్ చేసి మాజీ సైనికులందరూ ధన్యవాదాలు తెలిపారు.రాష్ట్ర అధ్యక్షుడు తాండ్ర సాంబశివరావు మాట్లాడుతూ, శాసన సభ్యులు ఎప్పుడు కోరిన సమాజ సేవలో మాజీ సైనికులందరూ సహకరిస్తామని తెలియ జేశారు. గతంలో కూడా వరదలు వచ్చినప్పుడు ఎమ్మెల్యే వేగేశన పిలుపు మేరకు వరద బాగుతులకు పెద్ద ఎత్తున మాజీ సైనికులు సహాయం అందించిన విషయాన్ని గుర్తు చేశారు.మాజీ సైనికుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ కి మాజీ సైనికులు కృతజ్ఞతలు తెలిపారు.బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ని, నూతనంగా బాపట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమింపబడిన కావూరి శ్రీనివాసరెడ్డి ని, దుశ్శాలువతో ను మరియు పుష్పగుచ్ఛాలు ను సన్మానించారు.కార్యక్రమంలో బాపట్ల అసోసియేషన్ అధ్యక్షులు పుట్టా ఆదిశేషా రెడ్డి, సెక్రటరీ షేక్ మొహినుద్దీన్, జాయింట్ సెక్రటరీ పీతా సారధి, ట్రెజరర్ పువ్వాడ యల్లమంద, రాష్ట్ర కమిటి గౌరవ సలహాదారులు సుంకర శేషగిరి రావు, జిల్లా అసోసియేషన్ ఉపాధ్యక్షులు బాలా సాంబశివ రెడ్డి, జిల్లా కమిటి కార్యనిర్వాహక సభ్యురాలు మాధవీలత మొదలగు వీర నారిమణులు మరియు మాజీ సైనికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# పురపాలక సేవలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు పుర మిత్ర యాప్




బాపట్ల,జులై 18 (రాయల్ జర్నలిజం)ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పురపాలక సేవలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు పుర మిత్ర" యాప్ ను ప్రజలకు అందుబాటులోకి తెచ్చిందని,. పురపాలక సంఘ పరిధిలో ఉండేవారు పౌర సేవలను సులువుగా పొందేందుకు ఈ యాప్ ఉపయోగ పడుతుందని మునిసిపల్ కమిషనర్ .జి. రఘునాథ రెడ్డి అన్నారు.శుక్రవారం బాపట్ల పురపాలక సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మున్సిపల్ కమిషనర్ .జి. రఘునాథ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర పురపాలక మంత్రిత్వ శాఖ ప్రజలకు సేవలను అందించేందుకు "పుర మిత్ర" యాప్‌ను అందుబాటులోకి తెచ్చిందని, పట్టణ ప్రాంతాల్లో ఉండేవారు పౌర సేవలను సులువుగా పొందేందుకు యాప్ ఉపయోగ పడుతుందని, రాష్ట్ర పురపాలక మంత్రిత్వ శాఖ చెబుతోందని ఈ యాప్‌తో ప్రజలకు సమయం ఆదా అవుతుందన్నారు. ఇంట్లో ఉండే అన్ని సేవలను పొందే విధంగా రాష్ట్ర పురపాలక మంత్రిత్వ శాఖ కొత్త యాప్‌ను తీసుకొచ్చిందని, "పుర మిత్ర" యాప్ ఇక నుంచి ప్రజలకు పౌర సేవలను అందించనుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టెక్నాలజీతో రూపొందించిన ఈ యాప్‌లో పలు సేవలు పొందే వీలు కల్పించింది.తమ సమస్యను రోజుల వ్యవధిలోనే పరిష్కారం అయ్యేలా అధికారులు చర్యలు తీసుకుంటారు. సమస్యను పంపేందుకు యాప్‌లో ఫీచర్స్ కూడా పొందుపరిచారు. మన చుట్టూ ఉన్న సమస్యను అనగా మన గృహాల నుండి లేదా మన వీధిలో గల చెత్తను పురపాలక సంఘ సిబ్బంది సేకరించని యెడల మరియు తాగునీటి సరఫరా సక్రమంగా లేకపోయినా రోడ్ల నందు పైపులైను లీకేజీలు ఏర్పడిన మరియు వీధి దీపాలు వెలగక పోయిన ఫోటో తీసి, వాయిస్ రికార్డుతో అక్షరాలను టైప్ చేసి పంపించే విధంగా యాప్‌ను తయారు చేశారు.పంపిన సమస్య, ఆ సమాచారం నేరుగా సంబంధిత విభాగాధికారికి వెళ్తుంది. పరిష్కారం చూసేందుకు కనీసం మూడు నుంచి 15 రోజులు, లేదా 30 రోజుల వ్యవధి నిర్ణయించారు. సమస్య తీవ్రతను బట్టీ ఆయా రోజుల్లోపు పరిష్కారం చేస్తారు.యాప్ ద్వారా 150 పౌర సేవలు రెవెన్యూ, ప్రజారోగ్యం, టౌన్ ప్లానింగ్, ఇంజినీరింగ్, అకౌంట్స్, అడ్మినిస్ట్రేషన్ ఇలా 150 రకాల పౌర సేవలు "పుర మిత్ర" యాప్‌లో అందుబాటులో ఉంటాయి. అలాగే సమస్యల పరిష్కారాలపై అభిప్రాయాలు కూడా తీసుకుంటారు.కాబట్టి పురపాలక సంఘ పరిధిలో ఉండే ప్రతి ఒక్కరు కూడా ఈ యాప్ ని డౌన్లోడ్ చేసుకొని పౌర సేవల ను సులభంగా వినియోగించుకోవాలని కమిషనర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వ పథకాల అమలు, పనితీరు వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ జె. వెంకటమురళి



రాయల్ జర్నలిజం (బాపట్ల) జూలై 18 : రెవిన్యూ శాఖ నిర్వహించే వివిధ ప్రభుత్వ పథకాల అమలు, పనితీరును వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులకు పలు సూచన చేశారు. శుక్రవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకాలకు సంబంధించి ఆధార వెరిఫికేషన్లను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులకు సూచించారు. అన్నదాత సుఖీభవ కు సంబంధించిన ఆధార్ వెరిఫికేషన్, జాయింట్ ఎల్పిఎం సమస్యలు, వెబ్ లాండ్ లో మార్పులు చేర్పులను ఈనెల 23వ తేదీలోపు పూర్తి చేయాలన్నారు. రైతుల వద్ద నుంచి నీటి సుంకాలను వసూలు చేయుటకు తను చర్యలు తీసుకోవాలని ఆయన రెవిన్యూ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన పి4 కార్యక్రమంలో బంగారు కుటుంబాలను, మార్గదర్శలను నిర్ధారించుటలో వారి స్థితిగతులను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆయన అధికారులకు సూచించారు. వ్యక్తి యొక్క తలసరి ఆదాయం 15 లక్షల లోపు ఉంటే వారిని మార్గదర్శకులుగా తీసుకోవద్దని, వారి సంవత్సర ఆదాయం 50 లక్షల వరకు ఉంటే వారిని మార్గదర్శకులు కింద చేర్చుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. ఒక్కో మార్గదర్శికి 10 బంగారు కుటుంబాలను మాత్రమే కేటాయించాలన్నారు. ఎక్కడిమికేషన్స్ ఉన్న వ్యక్తులను వారి ఆదాయం చూడకుండా వారి హొదా మేరకు మార్గదర్శకులుగా చేర్చాలన్నారు. ప్రజా ప్రతినిధులను కూడా మార్గదర్శకంగా చేర్చాలన్నారు. బంగారు కుటుంబాలు, మార్గదర్శకులకు సంబంధించి గ్రామ సభలు ఏర్పాటు చేసి చేర్పులు, తొలగింపులకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈనెల 21వ తేదీ లోపు మార్పులు, చేర్పులు పూర్తి చేయాలన్నారు. మార్గదర్శక విషయంలో ఎక్సెల్ షీట్ లో వివరాలు తయారు చేసి మార్పుల కొరకు ప్రభుత్వానికి నివేదిక పంపాలన్నారు. బంగారు కుటుంబం, మార్గదర్శకుల ఎంపికను ఈనెల 25 తేదీ లోపు పూర్తి చేయాలన్నారు. పి4 క్రింద ఒక గ్రూపును తయారు చేసి అందులో ఆర్డీవోలు,డిఎల్డివోలు, మున్సిపల్ కమిషనర్లు ఉండే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్ సిపిఓ కు సూచనలు జారీ చేశారు. ఒక్కో అధికారి ఒక గ్రామానికి వెళ్లి పి4 కార్యక్రమ విషయమై పర్యవేక్షించాలన్నారు. ఇండ్ల స్థలాల కొరకు దరఖాస్తు చేసుకున్న వారి యొక్క దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని జిల్లా కలెక్టర్ రెవిన్యూ డివిజన్ అధికారులకు సూచించారు. ఆన్లైన్లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులను గుర్తించాలన్నారు. చీరాల, బాపట్ల,రేపల్లె రెవిన్యూ డివిజన్లో ఆన్లైన్ ద్వారా వచ్చిన ఇళ్ల స్థలాల దరఖాస్తుల విషయమై రెవిన్యూ అధికారులను జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. ఇళ్ల స్థలాల కేటాయింపుకు అర్హులైన వారికి సరిపడా స్థలం ఉన్నదా, లేదా అనేది గుర్తించాలన్నారు. గ్రామాల వారిగా ఇళ్ల స్థలాల కేటాయింపుకు అర్హత, అందుబాటులో ఉన్న స్థలాల గురించి ఎంతమందికి స్థలం సరిపోతుంది ఎంతమందికి సరిపోదు తగు వివరాలను అందజేయాలన్నారు. ప్రభుత్వ భూముల్లో అనధికార కట్టడాలు నిర్మించిన ఇండ్లను క్రమబద్ధీకరణ చేయుటకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అనధికారికంగా నిర్మించిన ఇండ్ల యొక్క స్థలాల కొలతలను కొలిచి, ప్రభుత్వం నిబంధనల మేరకు ఆ కట్టడాలను నిర్మించుకున్నారా లేదో తనిఖీ చేసి వారికి అర్హత మేరకు ఇండ్ల క్రమబద్ధీకరణ చేయాలన్నారు.ప్రజా సమస్యల పరిష్కార వేదికలలో వచ్చే అర్జీలకు సరైన రీతిలో ఎండార్స్మెంట్ ఇవ్వాలని ఆయన అధికారులకు సూచించారు. రోడ్డు ప్రమాదాలలో గాయపడిన లేక మరణించిన వారికి నష్టపరిహారం అందజేయుటకు అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. పోలీస్ శాఖ వారు నుండి హిట్ అండ్ రన్ కేసులపై ఎఫ్ఐఆర్ కాపీలు తెప్పించుకొని వాటిని వెంటనే పరిష్కరించాలని రెవెన్యూ డివిజన్ అధికారులకు ఆయన సూచించారు. బాపట్లలో 19, చీరాలలో 5 కేసులు పెండింగ్ లో ఉన్నాయని వాటిని పరిష్కరించుటకు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. యుద్ధంలో ప్రాణం త్యాగం చేసిన సైనికుల కుటుంబాలకు స్థలం కేటాయింపులో చర్యలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రెవెన్యూ డివిజన్ అధికారులకు సూచించారు. యుద్ధంలో చనిపోయిన వారి భార్యలకు 300 గజం స్థలం వారు కోరిన చోట ఇచ్చుటకు స్థల సేకరించి ఆ వివరాలను ఆగస్టు 10వ తేదీ లోపు తెలియజేయాలని ఆయన తెలిపారు. ఆగస్టు 15వ తేదీన ఆ స్థలాలను మంత్రివర్యులు చేతుల మీదుగా ఆ కుటుంబాలకు అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రతి గ్రామంలో స్మశానవాటికల కొరకు స్థలాలను కేటాయించాలని జిల్లా కలెక్టర్ రెవిన్యూ అధికారులకు సూచించారు. ఏ ఒక్క గ్రామంలో కానీ, కాలనీలో కానీ స్మశాన వాటికలు లేవనే ఫిర్యాదులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ గంగాధర్ గౌడ్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏది కనకరాజు, సిపిఓ షాలేమ్ రాజు, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి గ్లోరియా, చీరాల రెవెన్యూ డివిజన్ అధికారి చంద్రశేఖర్, రేపల్లె రెవెన్యూ డివిజన్ అధికారి రామలక్ష్మి, బాపట్ల, చీరాల,రేపల్లె డి ఎల్ డి వో లు తదితరులు పాల్గొన్నారు.



# జయప్రద ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం



**జగ్గయ్యపేట రాయల్ జర్నలిజం**

జయప్రద ఫౌండేషన్ చైర్మన్ తొండపు దశరథ జనార్ధన్ ఆధ్వర్యంలో బండిపాలెం, గోపినేనిపాలెం, గ్రామాల్లో ఈరోజు నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరంలో గత 40 రోజుల క్రితం శుక్లముల ఆపరేషన్ చేయబడిన వారికి బండి పాలెం లో 13 మందికి, ఖమ్మంపాడులో 8 మందికి, ముండ్లపాడులో 10మందికి, గోపినేనిపాలెం లో 7 గురు, చిల్లకల్లు 17 మందికి, మల్కాపురంలో 11 మందికి, గౌరవరంలో 4 గురు, మొత్తం 70 మందికి ఆపరేషన్ చేయబడిన 40 రోజుల తదుపరి పరీక్షలు నిర్వహించి కళ్ళజోడు అందజేయటానికి శంకర్ నేత్రాలయం విజయవాడ డాక్టర్ల చే ఈ శిబిరం నిర్వహించడమైనది. మరియు వీరితోపాటు ఇంకా 25 మందికి కొత్తవారికి కూడా ఈరోజు కంటి పరీక్షలు నిర్వహించి వారికి కూడా లోపములు ఉన్న 11 మందికి కళ్ళజోడులు, శుక్లములు ఉన్న వారికి ఆపరేషన్ చేయబడునని జయప్రద ఫౌండేషన్ కోఆర్డినేటర్ కట్టా వెంకట నరసింహారావు తెలియజేసారు.

# జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన




జగ్గయ్యపేట రాయల్ జర్నలిజం

హైకోర్టు గౌ" న్యాయమూర్తి %ఖ%. శ్రీనివాసరెడ్డి పై అభ్యన్తర, అమానుష సోషల్ మీడియా అపహాస్య చర్యలను అదేవిధంగా బెజవాడ బార్ అసోసియేషన్ న్యాయవాదులు వంశీ మోహన్, భాగ్యశ్రీ మరియు తణుకు బార్ అసోసియేషన్ న్యాయవాది అయ్యప్పలపై దుండగుల దుశ్చర్యలను నిరసిస్తూ జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అన్నెపాగ సుందరరావు ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ అమానవీయ చర్యలను తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో అన్నెపాగ సుందరరావు, దాసరి నాగేశ్వరావు, %వీ%. ఆంజనేయులు, అంకమ్మ రాజు, పూల నాగరాజు, రావూరి ప్రసాద్, బూడిద నరసింహారావు, చిన్న గాంధీ, నరేష్, భిక్షమయ్య, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో మృతిచెందిన వారి కుటుంబాన్ని పరామర్శించిన జగ్గయ్యపేట వైసీపీ ఇంచార్జి తన్నీరు నాగేశ్వరరావు



**జగ్గయ్యపేట** రాయల్ జర్నలిజం

జగ్గయ్యపేట పట్టణం, విలియంపేటకు చెందిన ఉప్పెల్లి ఆదెమ్మ అనారోగ్యంతో మృతి చెందారు విషయం తెలుసుకున్న జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు స్థానిక నాయకులతో కలిసి వారి నివాసానికి వెళ్లి భౌతికాయాన్ని సందర్శించి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసినారు. వారితో పాటు పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ ఫిరోజ్ ఖాన్, మండల పార్టీ అధ్యక్షులు బూడిద నరసింహారావు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి దర్శనాల వెంకటరమణ, మండల కార్యవర్గ సభ్యులు గడ్డం రామకృష్ణ, పట్టణ ప్రధాన కార్యదర్శి పింగళి నరసింహారెడ్డి, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు పెదమర్తి ప్రభు, ఉప్పెల్లి పెంటయ్య, తదితరులు నివాళులు అర్పించారు.

# చిల్లకల్లు గ్రామపంచాయతీ కార్మికులకు ఏడు నెలల వేతన బకాయిలు చెల్లించాలి

## సిఐటియు ఎన్టీఆర్ జిల్లా నాయకులు ఎం సోమేశ్వరరావు డిమాండ్

జగ్గయ్యపేట రాయల్ జర్నలిజం

జగ్గయ్యపేట మండలంలోని చిల్లకల్లు గ్రామపంచాయతీలో పనిచేస్తున్న 15 మంది కార్మికులకు ఏడు నెలల వేతన బకాయిలు వెంటనే చెల్లించాలని సిఐటియు ఎన్టీఆర్ జిల్లా నాయకులు ఎం సోమేశ్వర రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిల్లకల్లు పంచాయతీ జగ్గయ్యపేట కార్మికులు 3 రోజులుగా చేస్తున్న సమ్మెకు ఎం సోమేశ్వరరావు, సిఐటియు జగ్గయ్యపేట మండల కార్యదర్శి షేక్ గౌస్ మియా మద్దతు తెలిపారు ఈ సందర్భంగా సోమేశ్వరరావు మాట్లాడుతూ 7 మాసాలుగా వేతనాలు లేక కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. అధికారులు పంచాయతీలో ఆదాయం లేదని, ఆదాయం వచ్చే ప్రాంతాలు జగ్గయ్యపేట మున్సిపాలిటీలో కలిపారని, ప్రభుత్వం స్టాంప్ డ్యూటీ చెల్లించడం లేదని దాంతో వేతనాలు ఇవ్వలేకపోతున్నామని పేర్కొనడం సరైనది కాదన్నారు. వేతనాల బకాయిలు ఉండటంతో కార్మికుల అర్ధాకలితో బతుకుతున్నారని తెలిపారు. జగ్గయ్యపేట శాసనసభ్యులకు కార్మికులు తమ సమస్యలు విన్నవించారని తెలిపారు. ఎమ్మెల్యే రాజగోపాల్ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి కే పవన్ కళ్యాణ్ లతో మాట్లాడి పంచాయతీకి రావాల్సిన స్టాంప్ డ్యూటీ తదితర డబ్బు చెల్లించాలని చూడాలని కోరారు. గత్యంతరం లేని పరిస్థితిలో కార్మికులు సమ్మెకు దిగాల్సి వచ్చిందని అన్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు కార్మికులకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు తాళ్లూరి నాగలక్ష్మి, బత్తుల లక్ష్మి, బత్తుల నర్సమ్మ, గుంజ మైసమ్మ, రూపన కుమారి, పి విశ్రాంతమ్మ, రూపన కృష్ణ, రూపన పుల్లయ్య, కారపాటి వెంకటరత్నం, మాడుగుల చినవెంకయ్య, పి.ముత్తయ్య, ఆశావర్కర్ల యూనియన్ నాయకులు కె అరుణకుమారి, పి వరలక్ష్మీ పాల్గొన్నారు.




# పేదల కుటుంబాల్లో ఆనందం నింపడమే లక్ష్యం: గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

## గుడివాడ 16,17 వార్డుల్లో సుపరిపాలన తొలి అడుగు ఇంటింటి ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే

## ఆత్మీయ పలకరింపుల మధ్య వార్డు పర్యటనలో ఉత్సాహంగా పాల్గొంటున్న ఎమ్మెల్యే రాము... కూటమినేతలు



గుడివాడ జూలై 18(రాయల్ జర్నలిజం): రాష్ట్రంలోని పేదల కుటుంబాల్లో ఆనందం నింపడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గుడివాడ పట్టణంలోని 16,17 వార్డుల్లో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటి ప్రచారాన్ని, ఆత్మీయ పలకరింపుల మధ్య ఎమ్మెల్యే రాము శుక్రవారం ఉదయం నిర్వహించారు. పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ, సంక్షేమ పథకాల అమలులో ఇబ్బందులు ఉన్నాయా అని ఎమ్మెల్యే రాము అడిగి తెలుసుకున్నారు. ఏడాది కూటమి పాలనలో అందించిన సంక్షేమం, చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ప్రజలకు కరపత్రాలు అందచేశారు. పర్యటనలో భాగంగా 17వ వార్డులోని సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహానికి ఎమ్మెల్యే రాము, కూటమి నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రజలు తెలిపిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని స్థానికులకు ఎమ్మెల్యే రాము భరోసా ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేస్తున్న ఘనత ముఖ్య మంత్రి చంద్రబాబుకు దక్కుతుందన్నారు. తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంతమంది విద్యార్థులుంటే అంతమందికి తల్లుల ఖాతాలో నగదు వేసి ఆదుకున్నారన్నారు. సూపర్ సిక్స్ పథకాలన్నీ అమలు చేస్తున్నారన్నారు. రాబోవు నాలుగేళ్లలో గుడివాడ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించామని వాటి అమలు దిశగా ముందుకు సాగుతున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, గుడివాడ పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, సీనియర్ టిడిపి నాయకులు లింగం ప్రసాద్, పంద్రాజు సాంబశివరావు, గోర్జి సత్యనారాయణ, చేకూరు జగన్మోహన్రావు, గోకవరపు సునీల్ కుమార్, ముళ్ళపూడి రమేష్ చౌదరి, గడియాల గణేష్, వేశపోగు ఇమ్మానుయేలు, నేరసు కాశి, దేవరపల్లి కోటి, ఆదినారాయణ, లోయ విజయ్, అజయ్ రానా, నిరంజన్, వర్రి నాగరాజు, మానం రమేష్, గుదే రమణ, అల్లాడ శ్రీను, సయ్యద్ జబీన్, %వీణ% రఫీ, దొండపాటి మహేష్, తులసి రాణి, మల్లికా బేగం.... 16వ వార్డు టిడిపి నాయకులు యార్లగడ్డ సుధారాణి, కనకారావు, బూసి భాస్కరరావు, ద్రోణాదుల కుమార్, ముక్కు హరి, తమ్మిశెట్టి గోపి, చల్ల బాలాజీ, అనపర్తి హిమగిరి, చల్లా వెంకటేశ్వరమ్మ.... 17వ వార్డు టిడిపి నాయకులు మరీదు రోహిణి కుమార్, మద్దుకూరి ప్రభాకర్, ముక్కుడు ఉమా, మరీదు కరుణ, మెరుగుమాల రంగారావు, సొంటి రామకృష్ణ, షేక్ బాజీ, షాకీర్, పట్టణ పరిధిలోని పలువురు టిడిపి

# గుడివాడలో యాదవుల ఉన్నతికి పనిచేసిన దేవుడు కొడాలి నాని

## వైసిపి యాదవ సామాజిక వర్గ నేతలు



**గుడివాడ** (రాయల్ జర్నలిజం)యాదవుల ఉన్నతికి టిడిపి ఏం చేసిందో చెప్పాలని సవాల్ చేసిన నాయకులు మాజీ మంత్రులు కటారి ఈశ్వర్ కుమార్,కొడాలి నానిలపై ౦- కూటమి యాదవ సామాజిక వర్గ నేతల వ్యాఖ్యలను ఖండించిన నాయకులు.సాటి బీసీ మహిళకు కటారి మద్దతు తెలపడం తప్పా, వ్యక్తిగతంగానే కొడాలి నానికు ఆయన మద్దతు తెలిపారు రైతు,సామాన్య కుటుంబాల నుండి వచ్చిన తమకు ఉన్నత పదవులిచ్చారు-యాదవ సామాజిక వర్గ ప్రజాప్రతినిధులుజనరల్ స్థానాల్లో యాదవ, బీసీ వర్గాలను నిలబెట్టి గెలుపు కోసం లక్షలాది రూపాయలు ఖర్చు చేశారు -జడ్పిటిసిలు, మాజీ ప్రజా ప్రతినిధులుయాదవులకు కీలక నామినేట్ పదవులు ఇచ్చిన నేత కొడాలి నాని ౦- గుడివాడ యాదవ నాయకులుగుడివాడ నియోజకవర్గంలో యాదవ సోదరులకు గుర్తింపు వచ్చిందంటే కొడాలి నాని పుణ్యమేఏళ్ల తరబడి కొడాలి నాని దగ్గర లబ్ది పొందిన వ్యక్తులే ఇప్పుడు అసత్యాలు మాట్లాడుతున్నారుకొడాలి నాని కోసం ప్రాణాలు అర్పిస్తాం యాదవ ద్రోహి అన్న వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలనీ డిమాండ్ ౦- యాదవ సామాజిక వర్గ నేతలు

యాదవ సామాజిక వర్గ నాయకుల కామెంట్స్

బైపాస్ ఆపరేషన్ చేయించుకున్న మాజీ మంత్రి కొడాలి నానిని పరామర్శించేందుకే కటారి వచ్చారు.బీసీ మహిళా జడ్పీ చైర్మన్ హారికపై దాడి గురించి ప్రస్తావనకు రావడంతో,యాదవ సంఘం తరపున కటారి ఈశ్వర్ కుమార్ ఖండించారు.సోదరి హారికకు యాదవ సంఘం మద్దతు ఉంటుందని మాత్రమే కటారి చెప్పారు.కొడాలి నానికు వ్యక్తిగతంగా నా మద్దతు అన్న కటారి వ్యాఖ్యలను వక్రీకరించడం సరికాదు.నా కుటుంబ ఓట్లు,నా మద్దతు దారుల ఓట్లు కూటమికి వేస్తామని సార్వత్రిక ఎన్నికల ముందు మీడియా ముఖంగానే కటారి చెప్పారు.అప్పుడు మేమేనా రాజకీయం చేశావూ. రాజకీయంగా, ఆర్థికంగా యాదవులకు మంచి జరిగిందంటే అది కొడాలి నాని హయంలోనే.రాబోవు మున్సిపల్ ఎన్నికల్లో యాదవులకు కొడాలి నాని చైర్మన్ స్థానాన్ని కేటాయిస్తారు.ప్రతి ఎన్నికలో జనరల్ స్థానాల్లో ఎంపీపీ, జడ్పిటిసి, సర్పంచ్ పదవులను యాదవులకు ఇచ్చిన ఘనత కొడాలి నానిదే.బిసి, యాదవ సామాజిక వర్గాల అభ్యర్థుల గెలుపు కోసం కొడాలి నాని లక్షలాది రూపాయలు ఖర్చు చేశారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో గుడివాడ నియోజకవర్గ యాదవ నాయకులకు జిల్లా, రాష్ట్రస్థాయి పదవులు ఇచ్చారు. వైసిపి ప్రభుత్వంలో కీలక నామినేటెడ్ పోస్టులను యాదవ, బీసీ సోదరులకు కేటాయించి ప్రోత్సహించిన గొప్ప నాయకుడు కొడాలి నాని.అభియోగాలు మోపిన వారికి టీడీపీ ఏం పదవులు ఇచ్చిందో చెప్పగలరా.చింతయకు వైస్ చైర్మన్ ఇస్తానని మోసం చేసింది టిడిపి కాదా, జోగా సూర్యప్రకాష్ కు అన్యాయం చేసింది అప్పటి చైర్మన్, నిజంగా మేము చేస్తే నిన్న ప్రెస్ మీట్ లో వారెందుకు లేరు.టీడీపీ నేతలకు సవాల్ చేస్తున్నాం యాదవుల ఉన్నతికి ఏం చేసారో చెప్పే దమ్ము ఉందా.కొడాలి నాని, కటారి ఈశ్వర్ కుమార్ వద్ద లబ్ధి పొందిన వ్యక్తులే ఇప్పుడు అసత్యాలు ప్రచారం చేస్తున్నారు.కూటమి అధికారం లోకి వచ్చిన యాదవ ఉద్యోగులపై కక్ష సాధింపు, వ్యాపా రస్తులపై దాడులు జరుగుతున్నాయి.గుడివాడలో బీసీలు, యాదవుల ఉన్నతికి కొడాలి నాని ఎంతో కృషి చేశారు. పూలే విగ్రహాల నిర్మాణానికి 12లక్షలు ఇచ్చారు.గుడివాడ నియోజకవర్గంలో పార్టీలో, రాజకీయంగా, యాదవుల ఉన్నతికి కొడాలి నాని ఏం చేసారో సాక్షాలతో సహా ప్రత్యక్షం గా నిరూపిస్తాం. ఈ మీడియా సమావేశంలో పట్టణ వైసీపీ అధ్యక్షుడు గొర్ల శ్రీను, జిల్లా యూత్ అధ్యక్షుడు మెరుగు మాల కాళీ, జడ్పిటిసిలు గొల్ల రామకృష్ణ, కందుల దుర్గా కుమారి, సర్పంచ్ జోష్నా దేవి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యాదవ సామాజిక నాయకులు జిల్లా కార్యదర్శి కందుల నాగరాజు, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ తోట నాగరాజు, మాజీ యూత్ అధ్యక్షుడు లోయ రాజేష్, తొమ్మిదవ వార్డు వైసిపి ఇంచార్జ్ జోగా కిషోర్,మాజీ వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ మేకల సత్యనారాయణ, కొల్లిపర చైతన్య,కొలుసు నరేంద్ర, మండల బూత్ కమిటీ చైర్మన్ బోయిన సోమశేఖర్, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మసిముక్కు ఈశ్వర్, నున్న గణేష్ బాబు, రామనపూడి సర్పంచ్ మీగడ మురళీధర్, తోట సతీష్, సిహెచ్ వీర్రాజు, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కటారి శేషు, పాల్గొన్నారు.

# స్వచ్ఛ సర్వేక్షణ్-2024లో జీహెచ్ఎంసీకి అవార్డుల పంట..

## హైదరాబాద్ ర్యాంక్ ఎంతంటే..!

హైదరాబాద్: స్వచ్ఛ సర్వేక్షణ్-2024లో జీహెచ్ఎంసీ సత్తా చాటింది! హైదరాబాద్ 6వ ర్యాంకుతో సత్తా చాటి, తెలంగాణ రాష్ట్రంలోనే స్వచ్ఛమైన నగరంగా నిలిచింది. తొమ్మిదేళ్లలో ఇదే అత్యుత్తమ ర్యాంకు. వ్యర్థాల రహిత నగరంగా సెవెన్ స్టార్ రేటింగ్ సొంతం చేసుకుంది. సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు మినిస్టీరియల్ అవార్డును గెలుచుకుంది. అలానే స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డుల్లో గతంలో హైదరాబాధ్ ర్యాంక్ ఎంత.. ఈసారి ఏ నగరం ఫస్ట్ ర్యాంక్ సాధించింది వంటి వివరాలు తెలియాలంటే ఇది చదవాల్సిందే..కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన స్వచ్ఛ సర్వేక్షణ్-2024లో జీహెచ్ఎంసీ సత్తా చాటింది. గతంతో పోలిస్తే ఈసారి మెరుగైన ర్యాంక్ వచ్చింది. ఇక స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డుల్లో హైదరాబాద్ , సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డులు కూడా అవార్డులు సాధించాయి. న్యూఢిల్లీలో నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమంలో జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ పాల్గొని అవార్డులు అందుకున్నారు. మరి స్వచ్ఛ సర్వేక్షణ్ 2024లో జీహెచ్ఎంసీ, హైదరాబాద్, సికింద్రాబాద్‌లకు వచ్చిన అవార్డులు ఎన్ని.. హైదరాబాద్ ర్యాంక్ ఎంత వంటి వివరాలు మీ కోసం...కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన స్వచ్ఛ సర్వేక్షణ్ 2024-25 అవార్డుల్లో హైదరాబాద్ ఆరో ర్యాంక్ సాధించింది. 10 లక్షల జనాభా ఉన్న నగరాల జాబితాలో జాతీయ స్థాయిలో హైదరాబాద్ 6వ ర్యాంక్ పొందింది. తెలంగాణ రాష్ట్రంలోనే స్వచ్ఛమైన నగరంగా నిలిచింది. స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వే ప్రారంభించిన తొమ్మిదేళ్లలో.. హైదరాబాద్ ఇంత మెరుగైన ర్యాంకు సాధించడం ఇదే తొలిసారి. అలానే వ్యర్థాల రహిత నగరం కేటగిరీలో కూడా నగరానికి సెవెన్ స్టార్ రేటింగ్ దక్కింది. ఇదే అంశంలో హైదరాబాద్‌కు గత సంవత్సరం 9వ ర్యాంకు, ఫైవ్ స్టార్ రేటింగ్ రాగా.. ఈ సారి మెరుగైన ర్యాంకు, స్టార్ హోదా రేటింగ్ దక్కాయి. అలానే ఓడీఎఫ్ (ఓపెన్ డెఫికేషన్ ఫ్రీ)లో హైదరాబాద్.. వాటర్ ప్లస్ సర్టిఫికెట్ గెలుచుకుంది.జీహెచ్ఎంసీతో పాటుగా సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు కూడా అరుదైన ఘనత సాధించింది. సికింద్రాబాద్ కంటోన్మెంట్ మినిస్టీరియల్ అవార్డును సొంతం చేసుకుంది. దేశంలోని 62 కంటోన్మెంట్ బోర్డుల్లో ఈ అవార్డు పొందిన ఏకైక బోర్డు ఇదే. ఈ క్రమంలో బోర్డు సీఈఓ మధుకర్ నాయక్, సభ్యురాలు బానుక నర్మద మల్లికార్జున్ ఈ అవార్డును అందుకున్నారు.అవార్డుల ప్రదానోత్సవం కోసం కేంద్ర గృహనిర్మాణ, పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ గురువారం న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వమించింది. కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ఈ అవార్డులు అందజేశారు. ఈ క్రమంలో పురపాలక శాఖ కార్యదర్శి కే ఇలంబరిది, జీహెచ్ఎంసీ కమిషనర్ ఎంవీ కర్ణన్ అవార్డులు అందుకున్నారు. అలానే సికింద్రాబాద్ కంటోన్మెంట్ అవార్డును సీఈఓ మధుకర్ నాయక్, సభ్యురాలు బానుక నర్మద మల్లికార్జున్ అందుకున్నారు.ఇక కేంద్ర స్వచ్ఛ సర్వేక్షణ్ 2024 అవార్డుల్లో దేశంలోనే అత్యంత స్వచ్ఛ నగరంగా అహ్మదాబాద్ నిలవగా.. తర్వాతి స్థానాల్లో భోపాల్, లక్నో నిలిచాయి. కేంద్ర ప్రభుత్వం రూపొందించిన కొత్త ర్యాంకింగ్ విధానం ప్రకారం సూపర్ స్వచ్ఛ లీగ్ సిటీస్ కేటగిరిలో అత్యంత శుభ్రమైన నగరంగా నోయిడా నిలవగా.. తర్వాత స్థానాల్లో ఇండోర్, సూరత్, నవీ ముంబై, విజయవాడ నిలిచాయి.

# తెలంగాణలో ఆ రైల్వే స్టేషన్‌కు మహర్దశ..

## రూ.327 కోట్లతో పనులు.. ఇక్కడ నుంచే ఆ రైళ్లు ప్రారంభం..



హైదరాబాద్: హైదరాబాద్‌లోని నాంపల్లి రైల్వే స్టేషన్ రూపురేఖలు మారనున్నాయి.. 327 కోట్ల రూపాయలతో అత్యాధునిక హంగులతో అభివృద్ధి చేయనున్నారు. దక్షిణ మధ్య రైల్వే ఆధ్వర్యంలో జరగనున్న ఈ పునరుద్ధరణలో ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించనున్నారు. స్టేషన్ చుట్టూ పార్కింగ్ స్థలం, ఫుట్ ఓవర్ బ్రిడ్జి వంటి అనేక కొత్త సదుపాయాలు రానున్నాయి. ఈ మార్పులు ప్రయాణికులకు మరింత సౌకర్యవంతమైన అనుభూతిని అందిస్తాయి.హైదరాబాద్‌లోని చారిత్రక నాంపల్లి రైల్వే స్టేషన్ ఆధునిక రూపం సంతరించుకోనుంది. దక్షిణ మధ్య రైల్వే దీనిని రూ.327 కోట్లతో పునరాభివృద్ధి చేయడానికి ప్రణాళికలు రూపొందించింది. అమృత్ భారత్ పథకం కింద చేపట్టనున్న ఈ పనులు, నాంపల్లిని అంతర్జాతీయ ప్రమాణాలతో.. అత్యాధునిక సౌకర్యాలతో తీర్చిదిద్దను న్నాయి. 2027 మార్చి నాటికి ప్రాజెక్టును పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇప్పటికే ఇక్కడ కొన్ని విభాగాల పనులు ప్రారంభం అయ్యాయి.ఒకప్పుడు నిజాం నవాబు మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ 1907లో దక్కన్ రైల్వే స్టేషన్‌గా నిర్మించిన ఈ కేంద్రం.. కాలక్రమేణా నాంపల్లి స్టేషన్‌గా పేరు పొందింది. సికింద్రాబాద్ తర్వాత ఇది హైదరాబా ద్‌లో రెండవ అతిపెద్ద రైల్వే స్టేషన్‌గా నిలుస్తోంది. ప్రతిరోజు సుమారు 65 రైళ్లు ఇక్కడి నుంచి రాకపోకలు సాగిస్తాయి. 25 వేల మందికి పైగా ప్రయాణికులకు సేవలందిస్తుంది. చార్మినార్, శబరి, నర్సాపూర్, గోదావరి వంటి ప్రధాన రైళ్లు ఇక్కడి నుంచే బయలుదేరుతా యి.నాంపల్లి స్టేషన్‌ను హైదరాబాద్ సంస్కృతి, చారిత్రక వారసత్వం ప్రతిబింబించేలా అభివృద్ధి చేయనున్నారు. సికింద్రాబాద్ స్టేషన్ తరహాలో.. ఇక్కడకు చేరుకునే, బయలుదేరే రైళ్ల కోసం వేర్వేరు ప్లాట్‌ఫామ్‌లు ఏర్పాటు చేస్తారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సౌకర్యవంతమైన ప్రయాణ అనుభవాన్ని అందించేందుకు పార్కింగ్ సౌకర్యాలను మెరుగుపరుస్తారు. 9,245 చదరపు మీటర్ల విస్తీర్ణంలో స్టేషన్ భవనాలను, మౌలిక సదుపాయాలను పునరుద్ధరిస్తారు. పర్యావరణహిత నిర్మాణాలను ప్రోత్సహిస్తూ.. విద్యుత్ కోసం సోలార్ ప్యానెల్స్ అమరుస్తారు.స్టేషన్ చుట్టూ 13,550 చదరపు మీటర్ల విస్తీర్ణంలో పార్కింగ్, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించనున్నారు. స్టేషన్ ప్రధాన ప్రవేశ ద్వారం, రెండో ద్వారాలను ఎత్తైన స్కై కాంకోర్స్‌తో అనుసంధాని స్తారు. నాంపల్లి మెట్రో స్టేషన్ నుంచి నేరుగా రైల్వే స్టేషన్‌కు చేరుకునేలా 9 మీటర్ల పొడవైన ఫుట్ ఓవర్ బ్రిడ్జిని నిర్మించడం ప్రయాణికులకు ఎంతో సౌలభ్యం కలిగిస్తుంది .స్టేషన్‌లో 1,450 చదరపు మీటర్ల వెయిటింగ్ హాళ్లు, ఏసీ డార్మెటరీ, 14 విశ్రాంతి గదులు నిర్మిస్తారు. సుమారు 23,146 చదరపు మీటర్లను హోటళ్లు, ఇతర వ్యాపార, వాణిజ్య సముదాయాలకు కేటాయిస్తారు. బుకింగ్ కౌంటర్లను పునరుద్ధరించి, ఆటోమేటిక్ టికెట్ వెండింగ్ యంత్రాలను ఏర్పాటు చేస్తారు.అదనంగా.. 16 లిఫ్టులు, 8 ఎస్కలేటర్లు, టికెట్ కౌంటర్లు, దివ్యాంగులకు ప్రత్యేక సౌకర్యాలు, అగ్నిమాపక యంత్రాలు, వైఫై, ల్యాప్‌టాప్/మొబైల్ ఛార్జింగ్ పాయింట్లు, ఫార్మసీ, వైద్య సేవలు, ఫుడ్‌కోర్ట్, షాపింగ్ సెంటర్లను అందుబా టులోకి తేనున్నారు. సీసీటీవీల ద్వారా పూర్తిస్థాయి పర్యవేక్షణ ఉంటుంది. వర్షపు నీటి సంరక్షణకు ఇంకుడు గుంతలు ఏర్పాటు చేస్తారు. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ ఇటీవల నాంపల్లి, చర్లపల్లి రైల్వే స్టేషన్లను తనిఖీ చేసి, పనుల పురోగతిని సమీక్షించారు. నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సికింద్రాబాద్, మల్కాజిగిరి రైల్వే స్టేషన్ల అభివృద్ధి పనులు కూడా శరవేగంగా సాగుతున్నాయి.

# రూ.100 కోట్ల విలువైన 125 ఎకరాల భూమి కోసం..

## చనిపోయినా వదల్లేదు కదా..!



హైదరాబాద్: సంతానం లేని దంపతులు మరణించాక, వారి రూ.100 కోట్ల ఆస్తిని కాజేయడానికి బంధువులు నకిలీ పత్రాలు సృష్టించారు. మోహన్‌రెడ్డి, సురేఖ దంపతులు ప్రతాప్‌రెడ్డిని దత్తత తీసుకున్నట్లు వీలునామా సృష్టించి, భూమిని తమ పేరు మీదకు మార్చుకున్నారు. రామేశ్వర్‌రెడ్డి ఫిర్యాదుతో ఇది వెలుగులోకి వచ్చింది. పోలీసులు ఫోరెన్సిక్ ల్యాబ్‌లో వీలునామా నకిలీదని తేల్చారు. మోహన్‌రెడ్డి, సురేఖను అరెస్టు చేశారు, మిగిలిన నిందితుల కోసం గాలిస్తున్నారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు మీకోసం.బతికున్న మనుషులను మోసం చేయడం.. ఆస్తులు కాజేయడం సర్వ సాధారణం అయ్యింది. కానీ కొందరు కేటుగాళ్లు మరో అడుకు ముందుకు వేసి చనిపోయిన వారిని కూడా వదలడం లేదు. మరణించిన వారి సంతకాలు ఫోర్జరీ చేసి.. ఆస్తులు కాజేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. తాజాగా ఓ కిలాడీ జంట ఇదే మార్గాన్ని ఎంచుకుంది. సంతానం లేని దంపతులకు కోట్ల రూపాయల విలువైన ఆస్తులున్నాయి. వారు మరణించినట్లు తెలుసుకున్న బంధువులు.. నకిలీ పత్రాలతో రూ.100 కోట్ల విలువైన భూమిని కొట్టేసేందుకు కంత్రీ ప్లాన్ వేశారు. చివరకు వీరి గుట్టు రట్టయ్యింది. ఆ వివరాలు.రంగారెడ్డి జిల్లా చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో రెండ్రోజుల క్రితం జరిగిన ఈ సంఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చేవెళ్ల మండలం పామెన గ్రామానికి చెందిన పట్లోళ్ల ప్రతాప్‌రెడ్డి భూస్వామి. ఇతనికి సుమారు 100 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. అయితే ప్రతాప్‌రెడ్డికి సంతానం లేదు. ఇదిలా ఉంటే.. పదేళ్ల క్రితం అనగా 2015లో ప్రతాప్ రెడ్డి భార్య అనసూయ మృతి చెందింది. ఆ తర్వాత మూడేళ్లకే అనగా.. 2018 అక్టోబరు 9న ప్రతాప్‌రెడ్డి కూడా చనిపోయారు. దంపతులిద్దరూ చనిపోవడంతో వారి పేరు మీద ఉన్న 100 ఎకరాల భూమికి వారసులు లేకుండా పోయింది. దీంతో ప్రతాప్ రెడ్డి బంధువులు ఎలాగైనా సరే ఆ భూమిని కాజేయాలనుకున్నారు.

### దత్తత తీసుకున్నాడంటూ..

ఈక్రమంలో రంగారెడ్డి, ఫిరోజ్‌గూడ, వికారాబాద్, యాదాద్రి జిల్లా ప్రాంతాల్లో ఉంటున్న ప్రతాప్‌రెడ్డి దూరపు బంధువులంతా కలిసి ఆస్తి కాజేయడానికి పథకం వేశారు. వీరిలో.. ప్రస్తుతం పోలీసులు అదుపులో ఉన్న మోహన్‌రెడ్డి, సురేఖ దంపతులు ప్రతాప్‌రెడ్డికి అతడి తల్లి తరపు బంధువులు. ప్రతాప్‌రెడ్డి చనిపోయాక ఈ దంపతులు తెర మీదకు వచ్చారు. ప్రతాప్‌రెడ్డి తనను దత్తత తీసుకున్నారని చెప్పడమేకాక.. ఆధార్, రేషన్ కార్డులు, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ సృష్టించారు. అంతేకాక ప్రతాప్‌రెడ్డి చనిపోవడానికి ఒక ఏడాది ముందే వీలునామా రాశాడని నిందితులు నమ్మబలికారు. 2017, డిసెంబరు 3న ఆయన ఒక వీలునామా రాశారని, దాని ప్రకారం మరణాంతరం భూములు, ఆస్తులన్నీ తనకే చెందుతాయని ఇందుకు రామకృష్ణారెడ్డి, ఇందిరాదేవి అనే మరో ఇద్దరు బంధువులు సాక్ష్యమని నకిలీ పత్రం సృష్టించారు. అలా బంధువులంతా ఒకే మాట మీద ఉండి.. రెవెన్యూ అధికారులను మోసం చేసి.. 50కిపైగా ఎకరాలను మోహన్‌రెడ్డి, సురేఖ పేరు మీదికి.. మిగిలిన భూమిని ఇతర నిందితుల పేర్ల మీదకు ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నారు.అలానే ప్రతాప్‌రెడ్డి బ్యాంకు ఖాతాలో ఉన్న రూ.19 లక్షలు విత్‌డ్రా చేసుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న ప్రతాప్‌రెడ్డి తండ్రి తరపు బంధువు పట్లోళ్ల రామేశ్వర్‌రెడ్డి న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ప్రతాప్‌రెడ్డి ఎవరిని దత్తత తీసుకోలేదని.. అలానే ఎలాంటి వీలునామా రాయలేదని ఆయన కోర్టుకు తెలిపారు. అతడి ఆరోపణలు పరిశీలించిన కోర్టు.. కేసు నమోదు చేసి వీలునామా అసలైందో కాదో తేల్చాలని పోలీసులను ఆదేశించింది.

### ఇలా గుట్టురట్టయ్యింది..

కోర్టు ఆదేశాల మేరకు రెండేళ్ల క్రితం అనగా 2023 సెప్టెంబరు 7న మోహన్‌రెడ్డి, సురేఖల మీద చేవెళ్ల పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసులు మోహన్‌రెడ్డి సమర్పించిన వీలునామా అసలైందో.. నకిలీదో గుర్తించడం కోసం పోలీసులు దాన్ని ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించారు. అది నకిలీదని తేలింది. అలానే ప్రతాప్‌రెడ్డి ఇతర డాక్యుమెంట్లలో చేసిన సంతకంతో వీలునామాలో ఉన్న సైన్‌ని పోల్చగా.. ఫోర్జరీ చేసినట్లు బయటపడింది.అలానే రేషన్ కార్డులో కూడా తప్పుడు వివరాలు పొందుపరిచినట్లు తెలిసింది. దీంతో పోలీసులు రెండ్రోజుల క్రితం మోహన్‌రెడ్డి, ఆయన భార్య సురేఖను అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. మిగిలిన నిందితులు పరారీలో ఉన్నారు. వారి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

# వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌కు త్రుటిలో తప్పిన ప్రమాదం.. ఏం జరిగిందంటే..

హైదరాబాద్: ఇటీవల రెండు తెలుగు రాష్ట్రాల్లో కూడా వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు పశువులు ఢీ కొంటున్నాయి. దీని వల్ల పశువుల ప్రాణాలు పోతున్నాయి. అంతే కాకుండా.. ఆ రూట్లో షెడ్యూల్ ప్రకారం నడిచే ట్రైన్ల సమయాల్లో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఎక్కడికక్కడ ట్రైన్లను ఆపేస్తున్నారు. దీంతో ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి లోనవుతున్నారు. అర్జెంట్ పనిమీద వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా.. రైల్వే అధికారులు శాశ్వత పరిష్కారం చూపెట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు.భారత రైల్వే వ్యవస్థకు ఆధునిక ముఖచిత్రంగా నిలుస్తున్న వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఇటీవల పశువులను ఢీకొట్టి ప్రమాదాలకు గురవడం ఆందోళన కలిగిస్తోంది. కేవలం కొద్ది రోజుల వ్యవధిలోనే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో జరిగిన రెండు వేర్వేరు ఘటనలు, రైల్వే భద్రతపై కొత్త చర్చకు దారితీశాయి. ఈ ప్రమాదాల కారణంగా రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడటంతో పాటు, ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు.తాజాగా మహబూబాబాద్ జిల్లాలోని తాళ్లపూసపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో మరో ఘటన చోటు చేసుకుంది. విశాఖపట్నం నుంచి హైదరాబాద్ వెళ్తున్న వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు.. 428/11 వద్ద పట్టాలపైకి వచ్చిన ఎద్దును ఢీకొట్టింది. ఈ ఢీకొనడంతో రైలు ఇంజిన్ ముందు భాగం తీవ్రంగా దెబ్బతిని.. విరిగిపోయింది. ప్రమాదం జరిగిన వెంటనే రైలును నిలిపివేశారు. సమీపంలోని రైల్వే స్టేషన్ అధికారులకు సమాచారం అందించగా, వారు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. దెబ్బతిన్న ఇంజిన్ భాగాలకు.. రైలు పట్టాలపై అవసరమైన మరమ్మతులు చేపట్టారు. సుదీర్ఘ మరమ్మత్తుల అనంతరం.. రైలు సికింద్రాబాద్‌కు బయలుదేరింది. ఈ ఊహించని సంఘటన ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగించింది. ఇదే తరహాలో.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, బాపట్ల జిల్లాలోని చీరాల ఫైర్ ఆఫీస్ సమీపంలో ఆదివారం మరో ప్రమాదం జరిగింది. విజయవాడ నుంచి చెన్నై వెళ్తున్న వందే భారత్ రైలు, ఒంగోలు కుక్కడై వద్ద ఏదో ఒక అడ్డును ఢీకొట్టినట్లు తెలుస్తోంది. ఈ ఢీకొనడంతో రైలుకు ఉన్న ఎయిర్ బ్రేక్ పడి, రైలు అక్కడికక్కడే నిలిచిపోయింది. రైల్వే సిబ్బంది తక్షణమే స్పందించి మరమ్మత్తు పనులు చేపట్టారు. ఈ ప్రమాదం కూడా రైలు ప్రయాణానికి ఆటంకం కలిగించడంతో.. ప్రయాణికులు గమ్యస్థానాలకు ఆలస్యంగా చేరుకున్నారు. వరుస ప్రమాదాలపై స్పందించిన రైల్వే అధికారులు.. ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నామని తెలిపారు. ఇలాంటి సంఘటనలు మళ్లీ జరగకుండా



కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా.. పశువులు రైలు పట్టాలపైకి రాకుండా ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తామని, ప్రయాణికుల భద్రతకు రైల్వే శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. ప్రమాదాల నివారణకు అన్ని రకాల చర్యలు తీసుకుంటామని, ప్రయాణికులు కూడా అప్రమత్తంగా ఉండాలని.. అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులను చూస్తే వెంటనే అధికారులకు తెలియజేయాలని సూచించారు. రైల్వే వ్యవస్థను సురక్షితంగా ఉంచడానికి ప్రతి ఒక్కరి సహకారం అవసరమని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# మందుబాబులకు షాక్.. ఓఆర్ఆర్ లోపల కల్లు దుకాణాలు క్లోజ్..!



హైదరాబాద్: హైదరాబాద్‌లో కల్తీ కల్లు కలకలం రేపింది. కూకట్‌పల్లిలో పది మంది మృతి చెందడంతో రేవంత్ సర్కార్ కఠిన చర్యలకు ఉపక్రమించింది. ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న కల్తీ కల్లు దుకాణాలను మూసివేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. హైదరాబాద్, సికింద్రాబాద్, రంగారెడ్డి జిల్లాల్లోని 454 కల్లు దుకాణాలను ఎత్తివేయాలని నిర్ణయించినట్లు సమాచారం. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. కల్తీ కల్లు నివారణకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఆ వివరాలు..కల్తీ కల్లు.. హైదరాబాద్ నగరంలో తీవ్ర విషాదాన్ని నింపిన సంగతి తెలిసిందే. కల్తీ కల్లు తాగి నగరంలోని కూకట్‌పల్లిలో 10 మంది చనిపోయారు. దీంతో రేవంత్ సర్కార్ కల్లీ కల్లు నివారణకు చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న కల్తీ కల్లు దుకాణాలను ఎత్తి వేయాలని సర్కార్ భావిస్తోందని సమాచారం. ఈమేరకు ఎక్సైజ్ శాఖ నుంచి వివరాలు సేకరించినట్లు తెలుస్తోంది. హైదరాబాద్, సికింద్రాబాద్‌తో పాటు ఓఆర్ఆర్ లోపల మొత్తం ఎన్ని కల్లు దుకాణాలున్నాయి.. వీటిని బ్యాన్ చేస్తే కల్తీ కల్లు నివారణ అవుతుందా అనే అంశాలపై అధికారులతో చర్చించినట్లుగా సమాచారం. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందంటున్నారు అధికారులు.కల్తీ కల్లు నివారణ చర్యల్తో భాగంగా రేవంత్ సర్కార్.. హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాలతో పాటుగా.. రంగారెడ్డి ఎక్సైజ్ డివిజన్ పరిధిలోని సరూర్‌నగర్, మేడ్చల్, మల్కాజిగిరి, షాద్‌నగర్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ల పరిధిలోని కల్లు దుకాణాలను క్లోజ్ చేసేందుకు నిర్ణయం తీసుకోబోతున్నట్లు తెలుస్తోంది. కొన్ని రోజుల క్రితం కూకట్‌పల్లి కల్తీ కల్లు ఘటనలో 10 మంది చనిపోవడంతో.. ప్రభుత్వం కల్తీ కల్లు నివారణ కోసం కఠిన చర్యలు తీసుకోవాలని భావిస్తోంది.గతంలో ఇలానే కల్తీ కల్లు వల్ల ప్రాణాలు పోవడంతో.. అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాల్లోని కల్లు దుకాణాలను మూసి వేయించారు. 21 సంవత్సరాల క్రితం అనగా 2004లో ఈ సంఘటన జరిగింది. అయితే 2014 తెలంగాణ ఉమ్మడి ఏపీ నుంచి విడిపోయి ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత.. మళ్లీ కల్లు దుకాణాలు తెరిచారు. ఓఆర్ఆర్ లోపల టాడీ కోఆపరేటివ్ సొసైటీలు కూడా ఏర్పాటయ్యాయి .ప్రస్తుతం హైదరాబాద్, సికింద్రాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిధిలో మొత్తం 390 సంఘాల కింద 454 కల్లు దుకాణాలు ఉన్నాయని తాజాగా ఎక్సైజ్ శాఖ.. రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చిన నివేదికలో వెల్లడించింది. వీటిని పరిశీలించిన తర్వాత.. ఓఆర్ఆర్ లోపల ఉన్న కల్లు దుకాణాలు మూసివేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం.అలానే వీటితో పాటు హైదరాబాద్, సికింద్రాబాద్ మినహా మేడ్చల్, మల్కాజిగిరి, శంషాబాద్, సరూర్‌నగర్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ల పరిధిలో ఉన్న టీఎఫ్‌టీ (టీ ఫర్ ట్రేడ్) లైసెన్స్‌లు కూడా రద్దు అయ్యేందుకు అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్, సికింద్రాబాద్, రంగారెడ్డి ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలోని కల్లు దుకాణాలను కూడా మూసి వేస్తారని సమాచారం. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన వెలవడే అవకాశం ఉందంటున్నారు అధికారులు.

# ఎంపీ మిథున్ అరెస్ట్‌కు రంగం సిద్ధం




అమరావతి : వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి అరెస్ట్ కు రంగం సిద్దమైంది. లిక్కర్ కేసులో మిథున్ రెడ్డి అరెస్ట్ కోసం వారంట్ కోరుతూ కోర్టులో సిట్ అధికారులు పిటీషన్ దాఖలు చేసారు. ఇప్పటికే హైకోర్టు మిథున్ ముందస్తు బెయిల్ పిటీషన్ డిస్మిస్ చేసింది. దీంతో, మిథున్ సుప్రీంను ఆశ్రయించారు. అక్కడ వాదనల తరువాత మిథున్ ముందస్తు బెయిల్ పిటీషన్ ను తిరస్కరించింది. ఇదే సమయం లో కీలక వ్యాఖ్యలు చేసింది. ముందస్తు బెయిల్ దక్కకపోవటంతో.. ఇక, ఏ క్షణమైనా మిథున్ అరెస్ట్ ఖాయంగా కనిపిస్తోంది.ఏపీ లిక్కర్ కేసులో హైకోర్టులో ఊరట దక్కకపోవటంతో.. మిథున్ రెడ్డి సుప్రీంను ఆశ్రయించారు. ఈ కేసులో మిథున్ తరపున వాదనలు వినిపించిన అభిషేక్ సింఘ్వీ ఇప్పటికే సిట్ దర్యాప్తునకు మిథున్ సహకరిస్తున్నారని.. విచారణకు హాజరయ్యారని వివరించారు. ప్రభుత్వం తరపు ముఖుల్ రోహిత్గీ వాదనలు వినిపించారు. కాగా.. అరెస్ట్ చేయకుండా ఛార్జ్ షీట్ దాఖలు పైన సుప్రీం కోర్టు ప్రశ్నించింది.విచారణకు సహకరిస్తున్న సమయంలో అరెస్ట్ చేయకుండా ముందస్తు బెయిల్ ఇవ్వాలని మిథున్ తరపు న్యాయవాది కోరారు. కాగా, న్యాయస్థానం మాత్రం మిథున్ ముందస్తు బెయిల్ పిటీషన్ డిస్మిస్ చేసింది. ఇదే సమయంలో సిట్ వారెంట్ కోసం కోర్టులో పిటీషన్ దాఖలు చేయటంతో ఇక మిథున్ అరెస్ట్ ఖాయమనే ప్రచారం సాగుతోంది.తాజాగా సిట్ అధికారులు మిథున్ రెడ్డిని అరెస్ట్ చేసేందుకు వారెంట్ కోరుతూ విజయవాడ కోర్టులో పిటిషన్ దాఖలు చేయడం రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. మిథున్ రెడ్డిని అరెస్ట్ చేస్తారంటూ చర్చ జోరందుకుంది. ప్రస్తుతం మిథున్ రెడ్డి ఎక్కడ ఉన్నారనే సమాచారం కోసం సిట్ ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది. పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కానున్న సమయంలో మిథున్ అరెస్ట్ విషయంలో ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయనేది ఆసక్తి కరంగా మారుతోంది.

# ఢిల్లీ భరోసాతో అమరావతి పై చంద్రబాబు కీలక నిర్ణయం..!



అమరావతి :అమరావతి కేంద్రంగా కీలక నిర్ణయాలు జరుగుతున్నాయి. మూడేళ్ల కాలంలో అమరావతి తొలి విడత నిర్మాణాలు పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించింది. అమరావతికి కేంద్ర సాయం పైన తాజాగా ఢిల్లీ పర్యటనలో చంద్రబాబు కీలక భేటీలు నిర్వహించారు. ఆర్దిక మంత్రి నిర్మలా సీతారామన్ తోనూ సమావేశం అయ్యారు. కేంద్రం నుంచి వచ్చిన హామీతో అమరావతి విషయంలో కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. చంద్రబాబు సింగపూర్ పర్యటన వేళ ఏపీ రాజధాని విషయంలో కీలక నిర్ణయాలు వెలువడే అవకాశం ఉంది.అమరావతి రెండో విడత భూ సమీకరణ పైన భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. దీంతో, రైతులకు పూర్తి సమాచారం ఇచ్చి వారిని సమీకరణకు ఒప్పించేలా ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. రైతుల్లో ఉన్న అపోహలు తెలిగించాలని డిసైడ్ అయింది. అందులో భాగంగా ముందు గా 20 వేల ఎకరాల వరకు సమీకరించేందుకు కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. ఈ మేరకు వచ్చే వారం నోటిఫికేషన్ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే, కొందరు రెండో విడత సమీకరణ పైన అభ్యంతరాలు వ్యక్తం అవుతుండటంతో.. తుది నిర్ణయం ఏంటనే చర్చ ప్రభుత్వ వర్గాల్లో మొదలైంది. కాగా, రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించి లాండ్ పూలింగ్ కు ముందుకు వెళ్లే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం.ఈ మేరకు ముఖ్యమంత్రి సింగపూర్ వెళ్లే లోపే దీనిపై స్పష్టమైన ప్రకటన వచ్చే అవకాశం ఉంది. ఇటీవల జరిగిన సిఆర్డిఏ ఆథారిటీ సమావేశంలో తుళ్లూరు, అమరావతి మండలాల్లో ఏడు గ్రామా లో భూ సమీకరణకు ఆమోదం తెలిపారు. పిసిఆర్డిఏ చట్టం సెక్షన్ 55లోని సబ్ సెక్షన్ 2 ప్రకారం సిఆర్ డి ఏ రీజియన్ పరిధిలో భూ సమీకరణ పథకానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. దీనిలో నోటిఫికేషన్ ఎప్పుడు ఇవ్వాలనే తేదీని ఖరారు చేయలేదు. దీంతో పూలింగు జరుగుతుందా లేదా అనే అంశంపై గందరగోళం నెలకొంది. ఈ నేపథ్యంలో ఈనెలాఖరులోపే పూలింగు నోటిఫికేషన్ ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. దీనికి సంబంధించిన కార్యాచరణ కూడా సిద్ధం చేశారు. ఒక్కో రెవెన్యూ గ్రామానికి స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్, తహశీల్దార్, డిప్యూటీ తహశీల్దార్ల నియామక ప్రక్రియను వేగవంతం చేశారు.తాజాగా సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటనలో భాగంగా ఆర్దిక మంత్రి నిర్మలా సీతారామన్ ను కలిసిన సమయంలో ఆర్దిక పరమైన మద్దతు అమరావతి కోసం కేంద్రం నుంచి కోరారు. అయితే, సానుకూల స్పందన వచ్చినట్లు తెలుస్తోంది. దీంతో, వీలైనంత త్వరగా సమీకరణ ప్రక్రియ ప్రారం చేందుకు రంగం సిద్ధం చేశారు. ఈనెల 26వ తేదీ నుండి 30వ తేదీ వరకూ ముఖ్యమంత్రి చంద్ర బాబు తన టీంతో కలిసి సింగపూర్లో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో అర్బన్ ప్లానింగు, బ్యూటీ ఫికేషన్, గార్డెనింగ్, పోర్టులపై చర్చ ఉంటుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ప్రస్తుతం అమరావతి ప్లానింగు ఆంశంపైనే సింగపూర్ ప్రభుత్వంతో రాష్ట్రం చర్చలు జరుపుతోంది. అక్కడ చర్చించే అంశాల్లో అమరావతి ప్లానింగే కీలకంగా ఉండనుంది. రాజధాని పైన కీలక చర్చలు జరిగే అవకాశం ఉండటంతో.. ఈ లోగానే లాండ్ పూలింగ్ పైన నోటిఫికేషన్ ఇచ్చే ఛాన్స్ ఉందని సమాచారం.

# 2వేల రూపాయలిస్తే రోజా ఏ పనైనా చేస్తది.. గాలి మాటలకు భగ్గుమన్న రోజా కంప్లైంట్!




అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దూషణల పర్వం దారుణంగా తయారయింది. తాజాగా ఏపీ మాజీమంత్రి ఆర్కే రోజాను టిడిపి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆర్కే రోజా ఆయన పైన పోలీసులకు ఫిర్యాదు చేశారు. మహిళలను అవమానపరచడం, కించపరచడం టిడిపి నేతలకు పరిపాటిగా మారిందని, వైసిపి మహిళా నేతల పైన నిసిగ్గుగా అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు.తనపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు టిడిపి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ పై చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ఆయన సహచరులు సోషల్ మీడియాలో తన గురించి తప్పుగా ప్రచారం చేస్తున్నారని, దారుణంగా ట్రోల్ చేస్తున్నారని రోజా తన ఫిర్యాదులో పేర్కొన్నారు. 2వేల రూపాయలిస్తే రోజా ఏ పనైనా చేస్తది అని మార్కెట్లో ఆ మాట ఉందని వాళ్ళు వ్యాఖ్యలు చేశారన్నారు.రోజా నేడు రెండు వేల కోట్ల రూపాయలు సంపాదించిందని అంటున్నారని ఆమె తన ఫిర్యాదు లేఖలో పేర్కొన్నారు. రోజా వ్యాంప్ కు ఎక్కువ హీరోయిన్ కు తక్కువ. ఈ పిచ్చి దానితో వాళ్ల పార్టీ నేతలకు పిచ్చెక్కిందా? లేక ఆయన వలన ఈమెకి పిచ్చి ఎక్కిందో తెలియడం లేదు అంటూ సోషల్ మీడియా వేదికగా తీవ్ర దుర్భాషలు ఆడుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.మహిళలను ఇంత నీచంగా, అంత అవమానకరంగా మాట్లాడతారా అంటూ రోజా ప్రశ్నించారు. వ్యక్తిత్వాన్ని హననం చేసేలా మాట్లాడిన నగరి ఎమ్మెల్యేపైన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. పోలీసులకు ఫిర్యాదు చేసిన అనంతరం పోలీసులు టిడిపి నేతలపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదంటూ ఎక్స్ వేదికగా ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అకృత్యాలపై గొంతెత్తినందుకు టిడిపి ఎమ్మెల్యే గాలి భాను తనను అసభ్యకరంగా దుర్భాషలాడుతూ బాధపెట్టాడన్నారు.ఇది తనకు మాత్రమే జరిగిన అవమానం కాదని, అధికారంలో ఉన్న వారు చేస్తున్న దానిని ప్రశ్నించడానికి ధైర్యం చేసే ప్రతి మహిళ పైన జరిగిన దాడి అని రోజా అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇటువంటి రాష్ట్రంలోనా మనం నివసిస్తున్నాం అంటూ ప్రశ్నించారు. రాష్ట్రంలో ఇది ఒక ప్రమాదకరమైన సంస్కృతి అని రోజా అసహనం వ్యక్తం చేశారు. అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారని మండిపడ్డారు. భాను ప్రకాష్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని రోజా డిమాండ్ చేశారు.

# ఢిల్లీ స్కూల్స్‌కు ఆగని బాంబు బెదిరింపు మెయిల్స్..! ఇప్పటికే నాలుగో సారి..!




న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలో స్కూల్స్‌కి బాంబు బెదిరింపులు ఆగడం లేదు. వారం రోజుల్లో నాలుగోసారి స్కూల్స్ కి ఈమెయిల్ ద్వారా బాంబు బెదిరింపులు వచ్చాయి. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 20కి పైగా స్కూల్స్ కి బెదిరింపు ఈమెయిల్స్ వచ్చాయి. ఎక్కడి నుంచి ఈ మెయిల్స్ వస్తున్నాయి? ఎవరు పంపిస్తున్నారు? అన్నది పోలీసులు సైతం గుర్తించలేకపోవడంతో స్కూల్ యాజమాన్యాలు, విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రభుత్వ యంత్రాంగం బెదిరింపులు రాగానే ఆందోళన చెందుతున్నారు. ఈ రోజు ఢిల్లీలో 20కి పైగా స్కూళ్లకు బాంబు బెదిరింపులు వచ్చాయి. స్కూల్ ఆవరణలో పేలుడు పదార్థాలు అమర్చామని, బెదిరింపును లెక్కచేయకుంటే పిల్లలు ముక్కలవుతారని ఈమెయిల్ లో అగంతకులు పేర్కొన్నారు. రోహిణి సెక్టార్ 3 లోని అభినవ్ పబ్లిక్ స్కూల్, పశ్చిమ విహార్ లోని రిచ్మండ్ గ్లోబల్ స్కూల్ కి ఈమెయిల్స్ వచ్చాయి. వెంటనే స్కూల్ యాజమాన్యాలు పిల్లలను ఇంటికి పంపి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు, బాంబు స్క్వాడ్స్, అగ్నిమాపక సిబ్బంది, సెర్చ్ ఆపరేషన్ నిర్వహించి ఏమీ లేదని తేల్చారు.

**బాంబు బెదిరింపు మెయిల్‌లో ఏముందంటే..?**

ఢిల్లీలో పాఠశాలలు ప్రతిరోజు ఉదయం 8 గంటలకు ప్రారంభం అవుతాయి. అయితే బెదిరింపు ఈ మెయిల్స్ ఉదయం 5.26 గంటల నుంచి 8.12 గంటల మధ్య ఈ-మెయిల్స్ వస్తున్నాయి. ఆ ఈమెయిల్ లో బెదిరించే వ్యక్తి నేను పాఠశాల తరగతి గదుల్లో అనేక పేలుడు పరికరాలను (ట్రినిట్రోటోలుయెన్) ఉంచానని, పేలుడు పదార్థాలను నల్లటి ప్లాస్టిక్ సంచులలో దాచిపెట్టనాన్ని పేర్కొంటున్నారు. మీలో ప్రతి ఒక్కరినీ ఈ ప్రపంచం నుండి తుడిచివేస్తాను. ఒక్కరు కూడా బతికి ఉండటానికి వీల్లేదు. నేను మీ చావు వార్తలు చూసినప్పుడు సంతోషంగా నవ్వుతాను, తల్లిదండ్రులు పాఠశాలకు వచ్చి వారి పిల్లల శరీర భాగాలు ముక్కలు ముక్కలుగా పడి ఉండటం నేను చూస్తాను. మీరందరూ బాధపడటానికి అర్హులు.నాకు నిజంగా నా జీవితం అసహ్యకరం, పేలుడు వార్త తర్వాత నేను ఆత్మహత్య చేసుకుంటాను, నా గొంతు కోసుకుంటాను, నా మణికట్టును కోసుకుంటాను. మనోరోగ వైద్యులు, మనస్తత్వవేత్తలు, ఎవరూ నన్ను పట్టించుకోలేదు, ఎవరూ పట్టించుకోరు. మీరు నిస్సహాయంగా ఉన్న మనుషులకు మందులు ఇవ్వడం గురించి మాత్రమే శ్రద్ధ చూపిస్తారు, ఆ మందులు మీ అవయవాలను నాశనం చేస్తాయని లేదా అవి అసహ్యకరమైన బరువు పెరగడానికి కారణమవుతాయని మనోరోగ వైద్యులు మీకు ఎప్పుడూ చెప్పరు. మానసిక మందులు రోగులకు సహాయపడతాయని మానసిక వైద్యులు ప్రజలను ఆలోచించేలా చేస్తారు. మానసిక వైద్యులు సరైన రీతిలో వైద్యసాయం చేయరని చెప్పడానికి నేను ప్రత్యక్ష రుజువు. మీరు నాలాగే బాధపడటానికి అర్హులు అంటూ ఈ మెయిల్ లో ఉందని పోలీసులు వెల్లడించారు.

**వారంలో నాలుగోసారి స్కూళ్లకు బాంబు బెదిరింపులు**

ఈ వారంలో ఢిల్లీలోని పాఠశాలలకు బాంబు బెదిరింపులు రావడం ఇది నాలుగోసారి. జూలై 16న ఎనిమిది పాఠశాలలకు బాంబు బెదిరింపులు వచ్చాయి. గత వారం రోజుల్లో ఢిల్లీలోని 28 పాఠశాలలకు బాంబు బెదిరింపులు వచ్చినట్లు సమాచారం. వసుస బాంబు బెదిరింపులు స్కూల్ యాజమాన్యాలు, విద్యార్థులు, తల్లిదండ్రులను, పరిపాలనా వ్యవస్థలు భయాందోళనలకు గురిచేస్తున్నాయి. బంబు బెదిరింపులు వచ్చిన వెంటనే విద్యార్థులను స్కూల్ నుంచి ఖాళీ చేయిస్తున్నారు. తల్లిదండ్రులు సమాచారం అందగానే హుటాహుటిన స్కూల్ కి చేరుకుని పిల్లలను ఇళ్లకు తీసుకెళు న్నారు. ఢిల్లీ పోలీసులు, బాంబు నిర్వీర్య దళం, డాగ్ స్క్వాడ్, అగ్నిమాపక సిబ్బంది సెర్చ్ ఆపరేషన్స్ నిర్వహిస్తున్నారు. తనిఖీల్లో బాంబు లేదని తేలిన తరువాత ఊపిరి పీల్చుకుంటున్నారు. వసంత్ కుంజ్‌లోని వసంత్ వ్యాలీ స్కూల్, హౌజ్ ఖాస్‌లోని మదర్ ఇంటర్నేషనల్, పశ్చిమ్ విహార్‌లోని రిచ్‌మండ్ గ్లోబల్ స్కూల్, పశ్చిమ్ విహార్, పితంపురాలోని ప్రుడెన్స్ స్కూల్, లోధి ఎస్టేట్‌లోని సర్దార్ పటేల్ విద్యాలయం, పశ్చిమ్ విహార్‌లోని సెయింట్ థామస్ స్కూల్ కి బాంబు బెదిరింపులు వచ్చాయి

**ఒక విద్యార్థి అరెస్ట్**

జూలై 15న ద్వారకలోని సెయింట్ థామస్ స్కూల్‌కు బాంబు బెదిరింపు పంపినందుకు 12 ఏళ్ల విద్యార్థిని అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. మంగళవారం బాంబు బెదిరింపు ఈ-మెయిల్ పంపినందుకు బాలుడిని గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ద్వారక) అంకిత్ సింగ్ తెలిపారు. అతనికి కౌన్సెలింగ్ ఇచ్చి అతని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

**కేంద్ర హోంశాఖ సీరియస్**

ఢిల్లీలో స్కూల్స్ కి వస్తున్న బాంబు బెదిరింపులపై సైబర్ క్రైమ్ పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు. ఐపీ అడ్రస్ లు మార్చడం, డార్క్ వెబ్ ద్వారా ఈమెయిల్స్ పంపడంతో ఫేక్ బాంబు బెదిరింపులకు పాల్పడుతున్న వారిని పట్టుకోవడం కష్టతరంగా మారింది. ఫేక్ బాంబు బెదిరింపు ఈ మెయిల్ ఢిల్లీ శాంతి భద్రతలకు సంబంధించిన కీలక అంశం కావడంతో కేంద్ర హోంశాఖ దీనిపై సీరియస్ గా దృష్టి సారించింది. వరుస బాంబు ఈ మెయిల్స్ పై సమగ్ర జరపాలని ఢిల్లీ పోలీసులను హోంశాఖ ఆదేశించింది. ప్రస్తుతం ఫేక్ ఈమెయిల్ బాంబు బెదిరింపులపై పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది.


# కాశీలో నీట మునిగిన 80 ఘాట్లు: ఉత్తరాది రాష్ట్రాల్లో కుంభవృష్టి



న్యూఢిల్లీ : దేశంలో నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయి. దీంతో ఉత్తరాదిన పలు రాష్ట్రాల్లో కుంభవృష్టి కురుస్తోంది. ఉత్తరప్రదేశ్, బీహార్, జార?ండ్, బెంగాల్ రాష్ట్రాల్లో వరద పరిస్థితి కొనసాగుతోంది. రుతుపవనాల కారణంగా కురుస్తున్న వర్షాలు రాజస్థాన్‌ను వణికిస్తున్నాయి. గత కొన్ని రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల వల్ల.. జనజీవనం పూర్తిగా స్తంభించిపోయింది.ముఖ్యంగా కోటా, పాలి, జాలోర్, ధోల్పూర్ జిల్లాల్లో వర్షాల తీవ్రత అధికంగా ఉండటంతో రహదారులు, నివాసాలు నీట మునిగిపోయాయి. పలు ప్రాంతాల్లో ఇళ్లకు పగుళ్లు వచ్చాయి కొన్నిచోట్ల గోడలు కూలిపోయాయి. చంబల్ నది పరివాహక ప్రాంతాల్లో.. వర్షపాతం అధికంగా ఉండటంతో నది పొంగిపొర్లుతోంది. కోటా నగరంలో వందలాది ఇళ్లు నీటిలో చిక్కుకుపోయాయి. అధికారులు స్థానికులను సురక్షిత ప్రాంతాలకు తరలించారుమరోవైపు జార?ండ్, బెంగాల్, ఉత్తరాప్రదేశ్ రాష్ట్రాల్లోనూ వర్షాలు కురుస్తున్నాయి. జార?ండ్‌లో కూడా వరద పోటెత్తుతోంది. పాలము, గర్వా, లతేహార్ జిల్లాల్లో స్కూళ్లకు సెలవులు ఇచ్చేశారు. %×వీణ% హెచ్చరికలతో లోతట్టు ప్రాంతాల ప్రజల్ని సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. బెంగాల్‌లోని పలు జిల్లాల్లో వరద ఉధృతి కనిపిస్తోంది. హౌరా, హుగ్లీ, ఈస్ట్ బుర్ద్వాన్ సహా మరికొన్ని చోట్ల పరిస్థితులు దారుణంగా ఉన్నాయి. మొత్తం 10 జిల్లాలపై ప్రభావం ఉండడంతో సహాయ చర్యల విషయంలో అధికారుల్ని అప్రమత్తం చేశారు.అటు ఉత్తరప్రదేశ్‌లో భారీవర్షాలు కురుస్తున్నాయి.ఎగువన ఇంకా వర్షబీభత్సం కొనసాగుతుండడంతో గంగానది ఉధృతంగా ప్రవహిస్తోంది. వారణాసి, ప్రయాగ్‌రాజ్‌లోని కొన్ని ప్రాంతాలు ముంపు ముప్పులోనే ఉన్నాయి. కాశీలో దాదాపు 80 ఘాట్‌లు నీటమునిగాయి. 24 గంటల్లోనే గంగానదిలో మీటరు మేర నీటిమట్టం పెరిగింది.. ఈ ఉధృతి ఇంకా కొనసాగే ప్రమాదం ఉండడంతో అధికారయంత్రాంగం అప్రమత్తమైంది.

# మసాజ్ సెంటర్ల ముసుగులో గలీజు దందా..

## పోలీసుల మెరుపుదాడుల్లో విస్తుపోయే వాస్తవాలు!



విశాఖపట్నం : వైజాగ్‌లో ఇటీవల కాలంలో పోలీసులు మెరుపు దాడులు చేస్తున్నారు. అయితే.. ఈ చీకటి కార్యకలాపాలు కాస్త తగినట్టు అనిపించినా.. గుట్టుగా మరికొంతమంది అనైతిక కార్యకలాపాలకు స్పా సెంటర్లను అడ్డాలుగా మార్చేస్తున్నారు. తాజాగా టాస్క్ ఫోర్స్ పోలీసులకు కీలక సమాచారం అందడంతో.. రామ్ నగర్‌లోని మినీ థాయ్ స్పా లో మెరుపుదాడులు చేశారు. స్పా మాటున సాగిపోతున్న చీకటి కార్యకలాపాల వ్యవహారం బయటపెట్టారు. అయిదుగురు యువతులను రెస్క్యూ చేసిన పోలీసులు.. నిర్వాహకుడు రమేష్, మరో నలుగురు విటులను పోలీసులు అరెస్టు చేశారు. ఢిల్లీ వెస్ట్ బెంగాల్ యూపీ నుంచి ముగ్గురు యువతులు, రాజమండ్రి విజయవాడ నుంచి మరో ఇద్దరు యువతలను తీసుకొచ్చి అసాంఘిక కార్యకలాపాలకు ప్రోత్సహిస్తున్నట్టు గుర్తించారు. మసాజ్ కోసం వచ్చేవారికి యువతులతో ఎర వేసి ట్రాప్ చేస్తున్నట్టు పోలీసులు నిర్ధారణకు వచ్చారు. స్పా సెంటర్ సీజ్ చేసేందుకు రంగం సిద్ధం చేశారు.వాస్తవానికి మసాజ్ సెంటర్లు, స్పాలు నిబంధన ప్రకారం నిర్వహించాల్సి ఉంటుంది. శారీరక మానసిక ఒత్తిళ్ళ నుంచి ఉపశమనం పొందేందుకు శాస్త్రీయమైన పద్ధతిలో కార్యకలాపాలు జరగాలి. కానీ.. కొన్ని ప్రాంతాల్లో ప్రత్యేకంగా మెట్రో సిటీస్‌లో ఆయా కేంద్రాలకు అర్థమే మారిపోతుంది. మసాజ్ సెంటర్లు అనగానే.. మానసిక శారీరక ప్రశాంతత మాట పక్కనపడితే.. చీకటి కార్యకలాపాలు జరిగే డెన్ లుగా పేరుగాంచాయి. ఎందుకంటే.. చాలా సందర్భాల్లో తనిఖీల్లో బయటపడిన వ్యవహారాలు అలాంటివి మరి. మెట్రో నగరాల్లో అయితే.. మసాజ్ సెంటర్లు, ముసుగులో.. విచ్చలవిడిగా అనైతిక వ్యవహారాలు జరుగుతాయి. విశాఖలోనూ పోలీసులు ఇటీవల నిర్వహించిన ఆకస్మిక తనిఖీలో చీకటి యవ్వరాలు బయటపడుతూనే ఉన్నాయి. దీంతో నిర్వాహకులను అరెస్ట్ చేసి.. మహిళలు యువతులను రెస్క్యూ చేశారు. నిబంధనలను పాటించని వారికి వార్నింగ్ ఇస్తూ నోటీసులు కూడా జారీ చేశారు. అయినా తీరు మారడం లేదు.

# Nitish Announces 125 Units Of Free Power To All Households Ahead of Bihar Assembly Polls

In a major populist move ahead of the upcoming assembly polls, Bihar Chief Minister Nitish Kumar on Thursday announced free power up to 125 units to all domestic consumers in the state.Kumar came up with the announcement on social media, stating that the benefit will reach 1.67 crore households. He also said the free power benefit will be effective from August 1.Nitish Announces 125 Units Of Free Power To All Households Ahead of Bihar Assembly Polls"This means that no charges will be levied for 125 units in the bills for July itself," said Kumar, who also claimed "we have already been providing cheap electricity to all consumers".Notably, the longest-serving CM of the state has for long been a votary of "one nation, one tariff", claiming that under the present circumstances, Bihar was getting electricity from the grid at a high rate.Kumar's latest move comes in the backdrop of the promise of "200 units of free electricity" by his rival and former deputy



Tejashwi Yadav, whose RJD helms the opposition INDIA bloc in the state.In his social media post, the JD(U) supremo also made a strong pitch for promoting solar power in Bihar, stating that an estimated 10,000 MW will be produced in the state through the alternative source of energy in the next three years.He spoke of 'Kutir Jyoti Yojana', a fully state-funded scheme, which entails the installation of solar panels at public places as well as the rooftops of poor people's houses with their consent.

# Britain Will Lower Its Voting Age To 16 In Bid To Strengthen Democracy




Britain will lower the voting age from 18 to 16 before the next national election as part of measures to increase democratic participation, the government announced Thursday. The centre-left Labour Party pledged before it was elected in July 2024 to lower the voting age for elections to Britain's Parliament. Scotland and Wales already let 16 and 17-year-olds vote in local and regional elections.Britain will join the short list of countries where the voting age is 16, alongside the likes of Ecuador, Austria and Brazil. The move comes alongside wider reforms that include tightening campaign financing rules to stop shell companies with murky ownership from donating to political parties. Democracy Minister Rushanara Ali said the change would strengthen safeguards against foreign interference in British politics.The government also said it will introduce automatic voter registration and allow voters to use bank cards as a form of identification at polling stations. The previous Conservative government introduced a requirement for voters to show photo identification in 2022, a measure it said would combat fraud. Critics argued it could disenfranchise millions of voters, particularly the young, the poor and members of ethnic minorities. Elections watchdog the Electoral Commission has estimated that about 750,000 people did not vote in last year's election because they lacked ID.Turnout in the 2024 election was 59.7 per cent, the lowest level in more than two decades. Harry Quilter-Pinner, head of left-leaning think tank the Institute for Public Policy Research, said the changes were “the biggest reform to our electoral system since 1969," when the voting age was lowered to 18 from 21.The next national election must be held by 2029. “For too long public trust in our democracy has been damaged and faith in our institutions has been allowed to decline,” Deputy Prime Minister Angela Rayner said. “We are taking action to break down barriers to participation that will ensure more people have the opportunity to engage in UK democracy.” (AP) SKS RD RD

# Indore Wins India's Cleanest City Title For The Eighth Time

The Swachh Survekshan initiative continues to inspire cities across India to prioritise cleanliness and sustainability. Madhya Pradesh's capital, Indore, has once again clinched the title of India's cleanest city. It was the eighth consecutive time when Indore won the Swachh Survekshan 2024-25 title.President Droupadi Murmu awarded this honour during a ceremony at Vigyan Bhawan in New Delhi on July 17. Indore's dedication to cleanliness and sustainable practices continues to set a national benchmark.Indore's consistent top performance underscores its commitment to cleanliness through innovative waste management practices and active citizen participation.Surat and Navi Mumbai secured second and third places, respectively, in the central government's annual cleanliness survey. In the 3-10 lakh population category, Noida emerged as the cleanest city, followed by Chandigarh and Mysuru. The awards were presented by President Murmu in a ceremony attended by Union Housing and Urban Affairs Minister Manohar Lal and other senior officials.The Ministry of Housing and Urban Affairs (MoHUA) organised this ninth edition of Swachh Survekshan, which has become the world's largest cleanliness survey. It assessed over 4,500 urban local bodies with more than 3,000 trained assessors conducting inspections over 45 days. This extensive survey covered every urban ward and engaged over 14 crore citizens.This year's survey was guided by the theme "Reduce, Reuse, Recycle," focusing on sustainability and inclusive development. The framework included 10 key parameters and 54 performance indicators. For fair comparisons, cities were classified into five categories based on population size, ranging from small towns to million-plus cities.



**Introducing the Super Swachh League**

A total of 78 awards were distributed during the event, including those under the newly introduced "Super Swachh League" (SSL). This league recognises cities that consistently excel in urban cleanliness efforts. The introduction of SSL highlights the importance of maintaining high standards in sanitation across various urban areas.The city's strong municipal governance plays a crucial role in its success as a model for urban hygiene and civic responsibility nationwide.

# Did Mohammed Shami's Estranged Wife Hasin Jahan Really Assault Neighbour?

A purported video of Hasin Jahan, estranged wife of Indian cricketer Mohammed Shami, allegedly engaged in a fight with her neighbour has gone viral on social media sites.According to a report by Hindustan Samachar, the conflict centers around a plot of land in the Sonator area of Ward No. 5 in Suri. The property reportedly belongs to Hasin Jahanand it is alleged that a local resident, Guddu Bibi, has been attempting to encroach on the land.Tensions boiled over when construction began on the contested site. Guddu Bibi allegedly tried to stop the work, leading to a physical confrontation. In the video now circulating online, Hasin Jahan is allegedly seen beating the woman. As a result of the scuffle, Guddu Bibi reportedly suffered serious head injuries and was taken to Suri Sadar Hospital for treatment.Meanwhile, NCMIndia Council for Men Affairs, an organization that advocates for men's rights, claimed that an FIR has been filed against her.In a post on X, it said, "An attempt to murder FIR under BNS sections 126(2), 115(2), 117(2), 109, 351(3) and 3(5) has lodged against Hasin Jahan, the estranged wife of Mohammed Shami and Arshi Jahan, her daughter from her first marriage by her neighbour Dalia Khatun in Suri town of Birbhum district in West Bengal.The fight started after Hasin Jahan started construction on a disputed plot in ward number 5 of Suri which is allegedly in the name of her Daughter Arshi Jahan. It is alleged that Hasin and her daughter brutally assaulted Dalia



Khatun after she tried to stop the constru ction."However, Grok also confirmed that the woman in the viral video is indeed Hasin Jahan. The message read: "Yes, the woman in the video is Hasin Jahan, Mohammed Shami's ex-wife. Multiple sources, including Cricket Winner and Hindusthan Samachar, confirm she assaulted a neighbor in Birbhum, West Bengal, on July 12, 2025, over a land dispute. The victim was hospit alized."Meanwhile, Mohammed Shami on Thursday met his daughter Aaira on the occasion of her birthday. In a social media post, he wrote, "Darling, daughter,I still remember all the nights we spent staying up, talking,laughing and specifically your dance . Can't believe you are growing up so fast. I wish only the best for you in life. May God bless you abundantly with love, peace, joy, and good health, today and always. Happy birthday ??????????."

# Pilots' Body Criticises US Media, Likely To Send Legal Notice For Blaming Captain




The Federation of Indian Pilots (FIP) has criticised The Wall Street Journal (WSJ) for its article on the Air India crash in Ahmedabad. The WSJ claimed the crash was due to a "pilot's mistake" involving fuel control switches. FIP chief CS Randhawa argued that the Aircraft Accident Investigation Bureau's (AAIB) preliminary report does not blame the pilots.Randhawa expressed strong disapproval of the WSJ's allegations, stating, "Nowhere in the report has it been mentioned that the fuel control switch was turned off due to the pilot's mistake. I condemn the article by the Wall Street Journal. They said it was the pilot's mistake. They have not read the report properly, and we will take action against them through FIP," Randhawa told ANI.The AAIB's initial findings revealed both fuel control switches were in "cut-off" instead of "run" shortly after take-off. A brief exchange between pilots was noted: "Why did you cut off fuel?" one asked, with a reply of, "I did not do so." The report didn't specify which pilot made these statements or if it was intentional or accidental.Despite this, WSJ's article accused Captain Sabharwal of cutting off fuel flow based on unnamed sources and cockpit recordings. The report acknowledged no mechanical faults but emphasised human error, which wasn't supported by official findings. "A black-box recording of dialogue between the flight's two pilots indicates it was the captain who turned off switches that controlled fuel flowing to the plane's two engines, according to people familiar with US officials' early assessment of evidence uncovered in the crash investigation," stated WSJ.Aviation experts and pilot associations have raised concerns over premature conclusions drawn by WSJ. They believe such reporting undermines ongoing investigations and disrespects those who lost their lives in this tragic event. FIP also expressed dissatisfaction with excluding pilot representatives from investigations and objected to how preliminary findings were presented publicly.Minister of State for Civil Aviation Murlidhar Mohol advised caution regarding WSJ's report. He emphasised that AAIB's investigation is still in its primary stage. Mohol stated, "Data was recovered from the black box which was in custody of AAIB... I think their report is on a primary base... When the final report comes, everything will come out that what was the reason."The Air India flight AI171 crashed on June 12 shortly after taking off from Ahmedabad's Sardar Vallabhbhai Patel International Airport en route to London. The Boeing 787 Dreamliner crash resulted in 260 fatalities, including 229 passengers, 12 crew members, and 19 individuals on ground. Captain Sumeet Sabharwal andFirst Officer Clive Kunder operated this ill-fated flight.

# Want US Green Card? Here's Some Positive News!




For a long time, now, the United States green card has been one of the most desired outcomes for the Indian community that has been staying in the United States. However, with the onset of the Trump administration, the elongated timelines for green cards have become a topic of discussion.However, a recent case in Atlanta showed that a married Indian couple received their U.S. Green Card approval in just five months, which is much faster than usual. The couple got married in July 2024 and filed both Form I-130 (petition for spouse) and Form I-485 (adjustment of status) together in early 2025. This method is called "concurrent filing" and can sometimes speed up the process.Normally, the Green Card process for married Indians takes around 8 to 18 months. Many people face delays due to background checks by the FBI, delays in biometrics appointments, interview backlogs, or requests for more documents (known as RFEs).In this case, everything went smoothly. The couple responded quickly to all requests, had a short interview that lasted only 10 minutes, and didn't face any major issues. This helped the process move faster.To speed up your Green Card process, it's helpful to file both I-130 and I-485 at the same time, be ready with all documents, and respond quickly to USCIS requests. However, not everyone will get fast approval, as each case is different and depends on background checks and processing times at local USCIS offices.

# This Smart Pill Can Now Read Your Gut Like Never Before




Caltech researchers have developed an innovative smart pill called PillTrek designed to monitor the vital conditions inside the gastrointestinal (GI) tract in real-time. This pill is a breakthrough in medical technology, offering a non invasive way to track the health of the gut which plays an essential role in digestion, hormone production and immune system regulation.The PillTrek is a miniature capsule measuring just 7 millimeters in diameter and 25 millimeters in length, making it smaller than most capsule cameras used for endosc opy. Inside the pill, a compact electrochemical system equipped with sensors continuously measures key biomarkers, such as pH, temperature and neurotransmitters like serotonin and dopamine. This enables doctors to gain valuable insights into gut health, which was previously difficult to obtain without invasive methods like biopsies or fecal sampling.What sets PillTrek apart is its ability to monitor a wide range of biomarkers in real time. It can track metabolites, ions and hormones which are essential for understanding conditions like metabolic syndrome, inflammation, and even mental health. This breakthrough could significantly improve the diagnosis and management of chronic diseases, offering a clearer picture of what's happening inside the body.Developed by a team at Caltech, the PillTrek's sensors are powered by low-energy electronics and can be customized to measure different parameters. This flexibility, combined with its small size, makes it a promising tool for future medical applications. The pill was successfully tested in animal models, showing its ability to measure fluctuations in pH, temperature, glucose, and serotonin levels.As technology progresses, researchers are working on making the pill even smaller and more energy-efficient paving the way for widespread use in medical diagnostics. The PillTrek represents a significant step forward in how we understand and monitor gut health.

# Donald Trump diagnosed with chronic venous insufficiency!



The President of the United States, Donald Trump has reportedly been diagnosed with a common medical condition, and here is a look into the latest reports that are coming in from the White House.According to the latest flash reports from the White House, Donald Trump has been diagnosed with "chronic venous insufficiency" after reporting swelling in his legs and ankles.The White House media correspondent Karoline Leavitt also reported that Trump's widely noticed bruising on hand is "caused by handshaking"and taking aspirin for the condition.Chronic venous insufficiency (CVI) is a condition where blood doesn't efficiently return from the legs to the heart, often due to damaged valves in the veins. This can lead to a range of symptoms, including swelling, pain, and skin changes, and in severe cases, ulcers. While not usually life-threatening, CVI can significantly impact quality of life.Trump has been diagnosed with chronic venous insufficiency; however, no heart-related issues have been detected, following reports of minor swelling in the President's legs, as per Karoline Leavitt.White House press secretary Karoline Leavitt told reporters that Trump recently underwent testing to investigate the swelling, including diagnostic vascular studies and an ultrasound of his legs which revealed he has chronic venous insufficiency. The condition, which affects about 1 in 20 adults, is the result of blood not efficiently returning from the legs to the heart







## నాలుగో టెస్ట్‌లో టీమిండియా గెలవాలంటే ఆ ఇద్దరిపై వేటు వేయాలి: మాజీ క్రికెటర్




ఇంగ్లండ్‌తో నాలుగో టెస్ట్‌లో టీమిండియా విజయం సాధించాలంటే తుది జట్టులో రెండు మార్పులు చేయాలని మాజీ క్రికెటర్, 1983 ప్రపంచకప్ విన్నర్ దిలీప్ వెంగ్‌సర్కార్ అన్నాడు. పార్ట్‌టైమ్ బౌలర్లు అయిన నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్‌లపై వేటు వేయాలని సూచించాడు. ఈ ఇద్దరి స్థానాల్లో స్పెషలిస్ట్ స్పిన్నర్ అయిన కుల్దీప్ యాదవ్, యువ పేసర్ అర్ష్‌దీప్ సింగ్‌ను తీసుకోవాలని అభిప్రాయపడ్డాడు. టెస్ట్ మ్యాచ్‌లో గెలవాలంటే స్పెషలిస్ట్ బౌలర్లు కావాలని, పార్ట్ టైమ్ బౌలర్లతో ఫలితాలు దక్కవన్నాడు.ఐదు టెస్ట్‌ల అండర్సన్-సచిన్ ట్రోఫీలో ఇంగ్లండ్ 2-1తో ఆధిక్యంలో నిలిచింది. రెండో టెస్ట్‌లో విజయం సాధించిన టీమిండియా.. మూడో టెస్ట్‌లో గెలుపు ముంగిట బోర్లాపడింది. లార్డ్స్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో 22 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. టెయిలెండర్స్ సాయంతో రవీంద్ర జడేజా పోరాడినా ఫలితం లేకపోయింది. ఇరు జట్ల మధ్య బుధవారం నుంచి మాంచెస్టర్ వేదికగా నాలుగో టెస్ట్ జరగనుంది. ఈ సిరీస్‌పై పట్టు సాధించాలంటే టీమిండియా నాలుగో టెస్ట్ గెలవడం కీలకం. ఈ మ్యాచ్ నేపథ్యంలో ఓ స్పోర్ట్స్ చానెల్‌తో మాట్లాడిన దిలీప్ వెంగ్‌సర్కార్ టీమిండియా మేనేజ్‌మెంట్‌కు కీలక సలహాలు ఇచ్చాడు. వరల్డ్ క్లాస్ పేసర్ అయిన జస్‌ప్రీత్ బుమ్రాను జట్టులో కొనసాగించాలని చెప్పాడు.'నాలుగో టెస్ట్‌కు భారత తుది జట్టులోకి అర్ష్‌దీప్ సింగ్, కుల్దీప్ యాదవ్‌ను తీసుకుంటాను. అర్ష్‌దీప్ మంచి లెఫ్టార్మ్ బౌలర్. అతను బంతితో ఆఫ్ ద వికెట్ నుంచి అద్భుతంగా స్వింగ్ రాబట్టగలడు. ఇంగ్లీష్ కండిషన్స్‌లో ఇది చాలా కీలకం. అతను బంతిని రివర్స్ స్వింగ్ కూడా చేయగలడు. ఇది కూడా చాలా ముఖ్యం. అతని బౌలింగ్‌ను నేను నిశితంగా పరిశీలించాను. అర్ష్‌దీప్ సింగ్ కోసం నేను నితీష్ కుమార్ రెడ్డిని తుది జట్టు నుంచి తప్పిస్తాను. సిరాజ్, బుమ్రా నాలుగో టెస్ట్ ఆడాలి. వాషింగ్టన్ సుందర్ స్థానంలో కుల్దీప్ యాదవ్‌ను ఆడించాలి. టెస్ట్ మ్యాచ్ గెలవాలంటే ఐదుగురు స్పెషలిస్ట్ బౌలర్లు కావాలి. ఆరుగురు బ్యాటర్లు కావాల్సిన పరుగులు చేయకపోతే..బౌలింగ్ విభాగం బాధ్యత తీసుకోవాలి. అంతేగానీ పార్ట్ టైమ్ బౌలర్లతో టెస్ట్ మ్యాచ్‌ను గెలవలేరు.'అని దిలీప్ వెంగ్‌సర్కార్ చెప్పుకొచ్చాడు.వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా జస్‌ప్రీత్ బుమ్రాకు రెస్ట్ ఇవ్వడాన్ని వెంగ్‌సర్కార్ తప్పుబట్టాడు. ఇదెక్కడి సంస్కృతి అంటూ మండిపడ్డాడు. 'భారత జట్టు తరఫున ఆడటం ముఖ్యం. ఫిట్‌గా లేకపోతే సిరీస్ నుంచి తప్పుకోండి. అతని(బుమ్రా)కి తొలి టెస్ట్ తర్వాత 7-8 రోజుల విశ్రాంతి లభించింది. అయినా రెండో టెస్ట్‌కు దూరంగా ఉంచడం ఆమోదయోగ్యమైన నిర్ణయం కాదు. బహుషా గంభీర్, అగార్కర్‌కు ఇలా చేయడం నచ్చుతుందేమో. నాకు మాత్రం ఇలా ఆటగాళ్లు తమకు నచ్చిన మ్యాచ్ ఆడటం అస్సలు నచ్చదు. ఫిట్‌గా ఉంటే జట్టుకు అందుబాటులో ఉండాలి. జట్టు తరఫున అన్ని మ్యాచ్‌లు ఆడాలి. బుమ్రా వరల్డ్ క్లాస్ బౌలర్. అతను భారత్‌కు విజయాలు అందించగలడు. ఒక్కసారి విదేశీ పర్యటనకు వచ్చేరంటే.. జట్టు తరఫున ప్రతీ మ్యాచ్ ఆడాలి. వ్యక్తిగత ప్రాధాన్యత ఆధారంగా మ్యాచ్‌లను ఎంచుకునే ఆస్కారం ఇవ్వద్దు.'అని దిలీప్ వెంగ్‌సర్కార్ చెప్పుకొచ్చాడు.

## నకరాలా? ఫిట్‌గా లేకపోతే పక్కన పెట్టండి: మాజీ క్రికెటర్

ఇంగ్లండ్ పర్యటనలో జస్‌ప్రీత్ బుమ్రాకు పదే పదే రెస్ట్ ఇవ్వడాన్ని టీమిండియా దిగ్గజ క్రికెటర్ దిలీప్ వెంగ్‌సర్కార్ తప్పుబట్టాడు. ఫిట్‌గా లేకుంటే సిరీస్ మొత్తానికి పక్కన పెట్టాలని సూచించాడు. ఒక మ్యాచ్ ఆడి మరో మ్యాచ్ రెస్ట్ ఇవ్వడం ఏంటని ప్రశ్నించాడు. ఇవేం పిల్ల చేష్టలు అంటూ టీమిండియా మేనేజ్‌మెంట్‌పై అసహనం వ్యక్తం చేశాడు. వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా జస్‌ప్రీత్ బుమ్రా మూడు మ్యాచ్‌లు మాత్రమే ఆడుతాడని సిరీస్ ప్రారంభానికి ముందే చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ వెల్లడించాడు. బుమ్రా కూడా మూడు టెస్ట్‌లు మాత్రమే ఆడుతానని తెలిపాడు.ఈ క్రమంలోనే తొలి టెస్ట్ ఆడిన బుమ్రా రెండో టెస్ట్‌కు దూరంగా ఉన్నాడు. లార్డ్స్ వేదికగా జరిగిన మూడో టెస్ట్‌తో రీఎంట్రీ ఇచ్చాడు. ఈ మూడు టెస్ట్‌ల్లో టీమిండియా ఒకే ఒక్క మ్యాచ్ గెలిచింది. సిరీస్‌లో 1-2తో వెనుకంజలో నిలిచింది. సిరీస్‌పై పట్టు సాధించాలంటే టీమిండియాకు నాలుగో టెస్ట్ గెలవడం అత్యంత కీలకం. అయితే వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా.. బుమ్రా నాలుగో టెస్ట్‌కు దూరమవుతాడనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ నిర్ణయాన్ని మాజీ క్రికెటర్లు తప్పుబడుతున్నారు. నాలుగో టెస్ట్‌కు 8 రోజుల విశ్రాంతి లభించిందని, బుమ్రాను ఖచ్చితంగా ఆడించాలని సూచిస్తున్నారు.తాజాగా ఈ వ్యవహారంపై ఓ ఛానెల్‌తో మాట్లాడిన దిలీప్ వెంగ్ సర్కార్ ఘాటు వ్యాఖ్యలు చేశాడు. 'భారత జట్టు తరఫున ఆడటం ముఖ్యం. ఫిట్‌గా లేకపోతే సిరీస్ నుంచి తప్పుకోండి. అతని(బుమ్రా)కి తొలి టెస్ట్ తర్వాత 7-8 రోజుల విశ్రాంతి లభించింది. అయినా రెండో టెస్ట్‌కు దూరంగా ఉంచడం ఆమోదయోగ్యమైన నిర్ణయం కాదు. బహుషా గంభీర్, అగార్కర్‌కు ఇలా చేయడం నచ్చుతుందేమో. నాకు మాత్రం ఇలా ఆటగాళ్లు తమకు నచ్చిన మ్యాచ్ ఆడటం అస్సలు నచ్చదు.

## అందుకే సినిమాలకు 13 ఏళ్లు దూరం: జెనీలియా



హీరోయిన్ జెనీలియాకు సినీ ఇండస్ట్రీలో ఎలాంటి క్రేజ్ ఉందో అందరికీ తెలిసిందే. తక్కువ టైమ్ లో ఫుల్ పాపులారిటీ సొంతం చేసుకున్న బ్యూటీ.. తెలుగుతోపాటు తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో అనేక హిట్ చిత్రాల్లో సందడి చేశారు. బాలీవుడ్ లో కూడా సూపర్ హిట్ చిత్రాల్లో యాక్ట్ చేశారు అమ్మడు.కెరీర్ పీక్స్ లో ఉన్న టైమ్ లో బీటౌన్ హీరో రితేశ్ దేశ్ ముఖ్ ను ప్రేమించి పెళ్లి చేసుకున్న జెనీలియా.. ఆ తర్వాత పూర్తిగా సినిమాలకు దూరమయ్యారు. ఇప్పుడిప్పుడే 13 ఏళ్ల తర్వాత సినిమాల్లోకి రీ ఎంట్రీ ఇస్తున్నారు. రీసెంట్ గా ఆమె బాలీవుడ్ స్టార్ హీరో అమీర్ ఖాన్ యాక్ట్ చేసిన సితారే జమీన్ పర్ సినిమాలో కనిపించి సందడి చేశారు.జూన్ 20వ తేదీన రిలీజ్ అయిన ఆ సినిమా మంచి రెస్పాన్స్ అందుకుంది. ఇప్పుడు లాంగ్ గ్యాప్ తర్వాత జూనియర్ మూవీతో తెలుగు ప్రేక్షకులను పలకరించబోతున్నారు. వ్యాపారవేత్త గాలి జనార్దన్ రెడ్డి తనయుడు కిరీటి రెడ్డి హీరోగా డెబ్యూ మూవీతో సందడి చేయనున్న ఆ సినిమాలో జెనీలియా కీలక పాత్ర పోషించారు.నేడు ఆ సినిమా ప్రేక్షకుల ముందుకు రాగా.. తాను ఇన్నేళ్ల పాటు ఇండస్ట్రీకి ఎందుకు దూరంగా ఉన్నానో తెలిపారు జెనీలియా. పిల్లలు, భర్తతో బిజీగా ఉండటం వల్ల మూవీస్ లో నటించలేదని చెప్పిన ఆమె.. మీ (సుమ) లాగా తనకు బ్యాలెన్స్ చేయడం రాదని నవ్వుతూ అన్నారు. తాను ఈ గ్యాప్ లో ప్రొడ్యూసర్ గా మారానని వెల్లడించారు.ఓ ఫుడ్ కంపెనీ కూడా స్టార్ట్ చేశానని, డిఫరెంట్ లైఫ్ అని తెలిపారు జెనీలియా. "జూనియర్ లో నాది ముఖ్యపాత్ర కాబట్టి ఆ సినిమాలో నటించాను. యాక్టర్ గా కష్టపడాలని ఉంటుంది. కానీ ఛాన్స్ రావాలి కదా. అప్పుడే ప్రూవ్ చేసుకుంటాం. ఇప్పుడు నాకు ఆఫర్ చేశారు. నేను అందుకే 100 శాతం కష్టపడ్డా. కష్టపడాలి కూడా" అని చెప్పారు.ఆ తర్వాత తన బొమ్మరిల్లు మూవీ కోసం మాట్లాడారు. ఆ సినిమా ఆడియో రిలీజ్ ఈవెంట్ లోని పిక్ ను హోస్ట్ చూపించగా.. తాను బొమ్మరిల్లు సీక్వెల్ కోసం రెడీ అని తెలిపారు. బొమ్మరిల్లు రీ రిలీజ్ కు ఇక్కడ లేనని అన్నారు. కానీ తెలుసని అన్నారు. అయితే జూనియర్ సినిమాలో తనది స్పెషల్ రోల్ అని చెప్పారు. అందులో నటించడం అదృష్టమని వెల్లడించారు.


## ఎట్టకేలకు ఆ సినిమాపై హోప్స్..!



రాజమౌళి దర్శకత్వంలో వచ్చిన 'మర్యాద రామన్న' సినిమాను హిందీలో సన్నాఫ్ సర్దార్ టైటిల్‌తో రీమేక్ చేసిన విషయం తెల్సిందే. అజయ్ దేవగన్ హీరోగా రూపొందిన ఆ సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. ఆ సినిమా వచ్చి చాలా కాలం అయింది. ఇప్పుడు ఆ సినిమాకు సీక్వెల్ అంటూ సన్నాఫ్ సర్దార్ 2 వచ్చేందుకు రెడీ అయింది. ఈనెల 25న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న సన్నాఫ్ సర్దార్ 2 సినిమా ప్రమోషన్ కార్యక్రమాలు రెండు మూడు వారాలుగా జరుగుతున్నప్పటికీ మినిమం బజ్ క్రియేట్ చేయలేక పోయారు. ఇప్పటి వరకు వచ్చిన పాటలు, టీజర్, ట్రైలర్ ఏ ఒక్కటి కూడా ఆహా సినిమాలో మ్యాటర్ ఉంటుందేమో.. చూద్దాం అనిపించలేదు.ఎట్టకేలకు సినిమా వార్తల్లో నిలిచింది. ఇన్ని రోజులు సన్నాఫ్ సర్దార్ 2 సినిమా రాబోతుంది, ఈ సినిమాకు మినిమం బజ్ లేదు, ఈ సినిమాతో అజయ్ దేవగన్ మరో ఫ్లాప్‌ను మూట కట్టుకోబోతున్నాడా.. మృణాల్‌కు ఈ సినిమా అయినా హిందీలో హిట్ తెచ్చేనా అన్నట్లుగా వార్తలు వచ్చాయి. కానీ ఇప్పటి వరకు సినిమాకు పాజిటివ్ బజ్ క్రియేట్ చేసే కథనాలు, వార్తలు మాత్రం రాలేదు. ఎట్టకేలకు ఈ సినిమా నుంచి వచ్చిన పో పో... సాంగ్ వల్ల ఈ సినిమా గురించి ఇండస్ట్రీలోనే కాకుండా ప్రేక్షకుల్లోనూ చర్చ జరుగుతోంది. సినిమాలోని కాస్టింగ్‌తో పాటు, కాన్సెప్ట్ ను కూడా తెలుసుకునేందుకు ఈ పాటను చూసిన ప్రేక్షకులు ఆసక్తి కనబర్చుతూ వస్తున్నారు.సన్నాఫ్ సర్దార్ 2 సినిమాపై అంచనాలు పెరిగే విధంగా పో పో.. పాట ఉంది. సరదాగా సాగే ఈ మూడు నిమిషాల పాట ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఎక్కువ సమయం లేకుండా సింపుల్ అండ్ స్వీట్‌గా, ఉన్నంతలో బాగుంది అన్నట్లుగా అనిపించింది. డాన్స్‌తో పాటు, ఫన్నీ మూవ్స్ ఇలా చెప్పుకుంటూ పోతే చాలానే పాటలో ఉన్నాయి. ఈ పాట ముందు ముందు చాలా పార్టీల్లో, కార్యక్రమాల్లో వినిపించబోతుందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. సినిమాలో మ్యాటర్ ఉంటుందేమో అనిపించే విధంగా ఈ పాట ఉందని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. మొత్తానికి సినిమాకు ఇప్పటికి అయినా ఒకింత బజ్ క్రియేట్ అయిందంటే ఈ పాట వల్లే అనే అభిప్రాయంను చాలా మంది వ్యక్తం చేస్తున్నారు.అజయ్ దేవగన్, మృణాల్ ఠాకూర్ జంటగా నటించిన ఈ సినిమాకు విజయ్ కుమార్ అరోరా దర్శకత్వం వహించాడు. కామెడీ ప్రధానంగా సాగే ఈ సినిమా ఖచ్చితంగా ప్రేక్షకులకు కావాల్సినంత వినోదాన్ని అందిస్తుందని మేకర్స్ నమ్మకంగా చెబుతున్నారు. అజయ్ దేవగన్ గత చిత్రాల ఫలితాల నేపథ్యంలో ఈ సినిమా విషయంలో కొన్ని అనుమానాలు, కొన్ని పుకార్లు షికార్లు చేశాయి. ఇప్పటికీ సినిమా గురించి కొందరు నెగటివ్‌గానే మాట్లాడుతూ ఉన్నారు. కానీ పో పో.. పాట వచ్చిన తర్వాత కాస్త పాజిటివ్ టాక్ మొదలైంది. కనుక సన్నాఫ్ సర్దార్ 2 సినిమాకు మినిమం ఓపెనింగ్స్ నమోదు అయ్యే అవకాశాలు ఉన్నాయి. కామెడీ సీన్స్ నచ్చి, సినిమాకు పాజిటివ్ టాక్ వస్తే తప్పకుండా వంద కోట్లను మించి వసూళ్లు నమోదు అయ్యే అవకాశాలు ఉన్నాయని ఇండస్ట్రీ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## వీరమల్లు.. 35 కోట్లు చెబుతున్నా ఒప్పుకోవట్లేదా?

టాలీవుడ్‌లో భారీ అంచనాల మధ్య రిలీజ్‌కు సిద్ధమవుతున్న చిత్రం హరిహర వీరమల్లు: పార్ట్ 1 స్వోర్డ్ స్పిరిట్. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన ఈ పీరియాడికల్ యాక్షన్ డ్రామా త్వరలో థియేటర్లలోకి రానుంది. ట్రైలర్, పోస్టర్స్, పాటలు ఇప్పటికే మంచి హైప్ క్రియేట్ చేశాయి. జూలై 24న విడుదల కానున్న నేపథ్యంలో మేకర్స్ ప్రమోషన్లలో బిజీగా ఉన్నారు. జులై 21న హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో ప్రీ రిలీజ్ ఈవెంట్ కూడా జరగబోతోంది.అయితే ప్రమోషన్



విషయం పక్కన పెడితే, ఈ సినిమా బిజినెస్ విషయంలో మాత్రం కాస్త కన్ఫ్యూజన్ నెలకొంది. థియేట్రికల్ రైట్స్ విషయంలో ఎలాంటి క్లారిటీ ఇంకా లేదు. ముఖ్యంగా నైజాం ఏరియాలో పరిస్థితి మరింత క్లిష్టంగా మారింది. డిస్ట్రిబ్యూషన్ డీల్స్ ఫిక్స్ కావాల్సిన సమయంలో, ఇంకా నిర్ణయం తీసుకోలేకపోవడం పరిశ్రమలో చర్చనీయాంశంగా మారింది. ఇతర ఏరియాలలో కూడా పూర్తిస్థాయిలో క్లారిటీ రాలేదు.తాజా సమాచారం ప్రకారం, నైజాం హక్కుల కోసం ప్రముఖ సంస్థలు దిల్ రాజు శ్రీ వేంకటేశ్వర క్రియేషన్స్ , మైత్రీ మూవీ మేకర్స్ ఆసక్తి చూపించినట్లు తెలుస్తోంది. 35 కోట్ల పరిధిలో ఈ సినిమా కొనుగోలు చేయాలన్నదే వారి ఆలోచన. కానీ నిర్మాత ఏఎం రత్నం మాత్రం ఈ ఆఫర్లను పక్కన పెట్టి స్వయంగా విడుదల చేయాలన్న నిర్ణయానికి వచ్చారని సమాచారం. దీని కోసం ఆయన క్రౌన్ మూవీస్ అనే డిస్ట్రిబ్యూషన్ సంస్థ ద్వారా నైజాంలో విడుదల చేసేందుకు రెడీ అవుతున్నట్టు ఇండస్ట్రీ టాక్.ఇలా బిజినెస్ డీల్స్ మధ్యలో నిర్మాత డైరెక్ట్ ఓనర్‌షిప్ వైపు వెళ్లడంపై అభిప్రాయభేదాలు కనిపిస్తున్నాయి. ఈ నిర్ణయం వల్ల బిజినెస్ ఎక్కడా సెటిల్ అవ్వకపోవడం, థియేటర్ల బుక్ చేయడంలో జాప్యం, ప్రమోషన్ సపోర్ట్ లో కూడా తేడా రావచ్చు. ఇదంతా సినిమా బాక్సాఫీస్ కలెక్షన్లపై ప్రభావం చూపే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి.అయితే నైజాంలో పవన్ కళ్యాణ్‌కు ఉన్న ఫాలోయింగ్, మార్కెట్ స్టామినా దృష్టిలో ఉంచుకుని స్వీయ విడుదలతో మంచి లాభాలు వస్తాయని నిర్మాత ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. కానీ ఈ ప్రయోగం కలిసొస్తుందా లేదా అన్నదే ఇప్పుడు టాలీవుడ్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. మరి జూలై 24న ఈ సినిమా ఎలాంటి కలెక్షన్లు రాబడుతుందో, ఈ బిజినెస్ నిర్ణయం ఎంతవరకు సక్సెస్ అవుతుందో చూడాలి.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM